



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 1 సంచిక : 19 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తిరుపతి ఆదివారం 1 ఫిబ్రవరి 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 19 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : TIRUPATI SUN 1 FEBRUARY 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur




## అంబటి ఇంటి వద్ద హై టెన్షన్..




### అద్దాలు, కారు ధ్వంసం.. టీడీపీ శ్రేణుల దాడి

- అంబటి ఇంటిని ముట్టడించిన టీడీపీ శ్రేణులు... చేతులు జోడించి క్షమాపణ చెప్పాలన్న ఎమ్మెల్యే గల్లా మాధవి
- ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యల కలకలం
- అంబటి రాంబాబు నివాసాన్ని ముట్టడించిన టీడీపీ శ్రేణులు
- చేతులు జోడించి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే గల్లా మాధవి డిమాండ్
- అంబటి ఇంటిపై రాళ్లు, కోడిగుడ్ల దాడి.. కారు ధ్వంసం
- ఆయన్ను అరెస్ట్ చేయాలంటూ మహిళా కార్యకర్తల ఆగ్రహం

పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తీవ్ర అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేశారంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. అంబటి బహిరంగంగా, రెండు చేతులు జోడించి క్షమాపణ చెప్పాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి డిమాండ్ చేశారు. ఆమె నేతృత్వంలో వందలాది మంది టీడీపీ కార్యకర్తలు, మహిళలు గుంటూరు నవభారత్ నగర్‌లోని అంబటి నివాసాన్ని ముట్టడించారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. గల్లా మాధవి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన టీడీపీ కార్యకర్తలు అంబటి నివాసం వద్దకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఆయనకు

మిగతా2లో

### సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు తీవ్ర అసభ్య వ్యాఖ్యలు

- గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు
- లడ్డూ నెయ్యి కల్తీ ఫ్లెక్సీపై మొదలైన వివాదం
- గోరంట్లలో అంబటిని అడ్డుకున్న టీడీపీ శ్రేణులు
- అంబటి వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమన్న మంత్రి పార్థసారథి

### విశాఖలో చంద్రబాబు కుటుంబం రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది

- అధికార దుర్వినియోగంతో ఎంపీ భరత్‌కు రుషికొండ భూములు కట్టబెట్టారన్న జగన్
- జీవీఎంసీలో వైసీపీ కార్పొరేటర్లపై దాడులు చేసి తీర్మానం నెగ్గించుకున్నారని ఆరోపణ
- చంద్రబాబు, లోకేష్ పాలనను రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారని విమర్శ
- బీసీ మహిళా మేయర్‌ను తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం

మిగతా2లో



### గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు

- వ్యోమగాముల భద్రత దృష్ట్యా మానవరహిత రాకెట్ల ప్రయోగం
- మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడి
- రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామన్న ఇస్రో ఛైర్మన్

తొలి మానవరహిత అంతరిక్ష ప్రయాణ మిషన్ 'గగన్‌యాన్'కు సిద్ధమవుతున్నామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన

మిగతా2లో



### భారత్ పై ట్రంప్ 50 శాతం సుంకాలు...

#### అమెరికా రిటైర్డ్ అధికారి కీలక వ్యాఖ్యలు

- సొంత ప్రయోజనాలకు రాజీపడి ఏ దేశం కూడా ఇతర దేశాలతో చర్చలు జరపబోదని వ్యాఖ్య
- 50 శాతం సుంకాలు విధించడం ట్రంప్ మూర్ఖత్వపు మనస్తత్వానికి నిదర్శనమని ఆగ్రహం

### ఇ-సైకిళ్లపై భారీ రాయితీ..

#### గిన్నిస్ రికార్డుతో ఏపీ సర్కార్ కొత్త చరిత్ర



- ఏపీలో ఇ-సైకిళ్లపై రూ.10 వేల రాయితీ ప్రకటించిన ప్రభుత్వం
- 24 గంటల్లో 5,555 సైకిళ్లు పంపిణీ చేసి గిన్నిస్ రికార్డు
- కుప్పంలో 3 కిలోమీటర్లు ఇ-సైకిల్ నడిపిన సీఎం చంద్రబాబు
- రూ.35 వేల సైకిల్‌ను రూ.25 వేలకే పొందే అవకాశం
- ఇ-మోటరాడ్ సంస్థతో ఒప్పందం.. కుప్పంలోనే అసెంబ్లింగ్

మిగతా2లో

### బలూచిస్తాన్‌లో రెచ్చిపోయిన వేర్పాటువాదులు

#### 10 మంది సైనికులతో సహా 37 మంది ఉగ్రవాదులు మృతి..



పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్లో శనివారం వేర్పాటువాదులు ఒక్కసారిగా రెచ్చిపోయారు. పలు జిల్లాల్లో ప్లాన్ ప్రకారం జరిపిన ఈ దాడుల్లో 10 మంది పాకిస్థాన్ భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోగా, ఎదురుకాల్పుల్లో 37 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.ఏం జరిగిందంటే...బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) అనే నిషేధిత సంస్థ ఈ దాడులు జరిపింది. దీనిని 'ఆపరేషన్ హెరోఫ్' లో రెండో దశగా

మిగతా2లో



### ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

- కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
- బెగ్గిపల్లె గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ
- లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు విచారణ
- పథకాల అమలు తీరుపై స్వయంగా ఆరా తీసిన ముఖ్యమంత్రి
- ముగ్గురు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందజేత

మిగతా2లో

### కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ గుట్టురట్టు... ఇవిగో ఆధారాలు

- టీటీడీ నెయ్యి కల్తీకి వైసీపీ ప్రభుత్వమే కారణమన్న పయ్యావుల
- 2022లోనే కల్తీపై సీఎఫ్‌టీఆర్ఐ నివేదిక ఇచ్చినా తొక్కిపెట్టారని ఆరోపణ
- నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్డీడీబీ రిపోర్ట్ నిర్ధారించిందని వెల్లడి
- దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన విషయాలు వెల్లడించారు. ఈ కల్తీ వ్యవహారానికి పునాది వేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని, ఇందుకు సంబంధించిన స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ఆయన తెలిపారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు.

మిగతా2లో





# అంబటి ఇంటి వద్ద హై టెన్షన్..

వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆగ్రహంతో ఉన్న కొందరు కార్యకర్తలు అంబటి ఇంటిపై రాళ్లు రువ్వగా, మరికొందరు ఇంటి బయటన ఉన్న కారును ధ్వంసం చేశారు. టీడీపీ కార్యకర్తల దాడుల్లో ఇంటి కిటికీ అద్దాలు, పూలకుండీలు పగిలిపోయాయి. టీడీపీ మహిళా కార్యకర్తలు చీపురు కట్టలతో నిరసన తెలుపుతూ, అంబటి నివాసంపై కోడిగుడ్లు విసిరారు.ః

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తిని ఇంతటి అసభ్యకరంగా దూషించడం హేయమైన చర్య. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, ప్రజలందరి ముందు చేతులు జోడించి క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు.మహిళా కార్యకర్తలు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు మాకు దైవంతో సమానం. గతంలో ఆయన

కుటుంబసభ్యులను దూషించినప్పుడు సంయమనం పాటించాం. కానీ ఈసారి సహించేది లేదు. అంబటి రాంబాబును వెంటనే అరెస్ట్ చేయాలి, లేదంటే మాకు అప్పగించాలి" అంటూ వారు పోలీసులను డిమాండ్ చేశారు. ఈ ఆందోళనతో అంబటి నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ఎడిటర్ వ్యూ

### సాహితీ వటవృక్షం జువ్వాడి గౌతమరావు

ఆయన ఒక సాహితీ వటవృక్షం. స్వయంగా కవి మాత్రమే కాకుండా, ఎందరో సాహితీ వేత్తలకు ఆశ్రయ దాత. దివంగత ప్రధాని పీ.వి. నరసింహా రావు, కాళోజీ నారాయణరావు, కోవెల సుప్రసన్న, సంపత్ కుమార ఆచార్య, సామల సదాశివ లాంటి సాహితీ దురంధరులతో సాన్నిహిత్యం కలిగి ఉన్నవారు. ప్రధానంగా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో ఆయనకు గల అనుబంధం, విశ్వనాథను కరీంనగర్ రప్పించి, అక్కడి డిగ్రీ కళాశాల ప్రాచార్యునిగా విధులు నిర్వహించేలా చేసింది. తద్వారా ఉత్తర తెలంగాణకు చెందిన సాహితీవేత్తల సంగమానికి వేదికను ఏర్పరచి, సాహిత్య సుసంపన్నానికి కార్య క్షేత్రాన్ని సిద్ధం చేసింది. ఇలా కరీంనగర్‌లో సాహితీ సౌరభాలు గుబాలించ డానికి అహరహం శ్రమించిన సాహితీ ప్రియుడు జువ్వాడి గౌతమరావు. గౌతమ రావు సాహితీవేత్తనే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో యోధుడు. సోషలిస్టు భావాలను జీర్ణించుకున్న వ్యక్తి. ఔరంగాబాద్ జైలు గోడలను ఛేదించుకొని వచ్చిన ధైర్యశాలి. పార్టీ పక్షాన 1977లో పోటీ చేసి ఓటమి చెందాడు. జువ్వాడి గౌతమరావు (ఫిబ్రవరి 1, 1929 – 2012) కరీంనగర్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో 1929, ఫిబ్రవరి 1 న జువ్వాడి గౌతమరావు జన్మించాడు. కరీంనగర్‌లో విద్యాభ్యాసం సాగించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఏ ఎల్ఎల్‌బీ పట్టా పుచ్చుకున్నాడు. పీవీ నరసింహారావు, కోవెల సుప్రసన్నాచార్య, కోవెల సంపత్కుమారాచార్య వంటి సాహితీ మిత్రులతో ఆయనకు చాలా సాన్నిహిత్యం ఉన్నది. కరీంనగర్ సాహిత్య చైతన్య కేంద్రంగా భాసిల్లడంలో గౌతంరావు పాత్ర అసామాన్యం, అద్వితీయం. కరీంనగర్‌లో తెనుగు ఉనికిని కాపాడుతూ, అనేక కవితా గోష్ఠులలో పాల్గొంటూ నిరంతర సాహిత్య సేవ చేసిన భాషాభిమాని జువ్వాడి. ఆధునిక కాలంలో అడుగంటి పోతున్న సంప్రదాయ కవితా పరిరక్షణ కోసం పాటు పడ్డాడు. వరంగల్‌లో కాళోజీ, ఆదిలాబాదులో సామల సదాశివ మాదిరిగా కరీంనగర్‌లో జువ్వాడి గౌతంరావు సాహితీ వటవృక్షంగా వేలాది మంది సాహితీ కారులకు ఆశ్రయ మిచ్చాడు. ప్రగతి గామిగా ఉంటూనే విశ్వనాథ రామాయణ కల్పవృక్షానికి, విశ్వనాథకు భక్తుడిగా మారాడు. ప్రేమతో విశ్వనాథుని తన హృదయంలో దాచుకొన్నాడు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు జువ్వాడి అత్యంత ఆత్మీయుడు. విశ్వనాథ రచించిన రామాయణ కల్పవృక్షాన్ని శ్రావ్యమైన కంఠంతో తమదైన శైలిలో అంతరార్థాలను విశదీకరిస్తూ రసికులకు వినిపించ గలిగి, అయన మూర్తి తత్వాన్ని ఆవిష్కరించాడు. తానే రచించాడా అన్నంతగా ప్రజల్లోకి రామాయణ కల్పవృక్షాన్ని తీసుకెళ్లాడు. జువ్వాడి ప్రోద్బలంతోనే విశ్వనాథ సత్య నారాయణ కరీంనగర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. విశ్వనాథ 'భక్తియోగ' అనే పద్యకావ్య సంపుటిని జువ్వాడి కోసం రాసి అంకితం ఇచ్చారు. 'కల్పవృక్షంలో కైకేయి', 'వేయి పడగలలో విశ్వనాథ జీవితం' వంటి జువ్వాడి సాహిత్య వ్యాసాలు సాహిత్యలోకంలో సంచలనాలు సృష్టించాయి. నవ్య సాహిత్యోద్యమ కాలంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ కొంతకాలం పాటు "జయంతి" అనే సాహిత్య పత్రిక నడిపాడు. తర్వాత దానికి జువ్వాడి సారథ్యం వహించాడు. వివిధ పత్రికల్లో జువ్వాడి రాసిన వ్యాసాలన్నింటినీ సంకలనం చేసి తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ వెలిచాల కొండలరావు 'సాహిత్య ధార' పేరుతో ఒక పుస్తకాన్ని ముద్రించాడు. జువ్వాడి సాహిత్య కృషికి గాని, సంపాదకత్వం వహించినప్పటి జయంతి పత్రికకు గాని రావాల్సిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదు. అయినా జయంతి సంపాదకుడిగా ఆయన సంపాదకత్వం పత్రికా రంగానికే వన్నె తెచ్చింది. నాడు ఇంటర్ చివరి సంవత్సరం చదువుతున్న సి.నారాయణరెడ్డి తొలి కవిత అచ్చయింది ఆ పత్రికలోనే. జీవితమంతా సాహితీ అధ్యయనం తోను, విశ్వనాథ కల్పవృక్ష గానంతోను గడిపాడు. ఇటీవలే విశ్వనాథ ప్రత్యేక సంచికను సాహిత్యపీఠం ఆయనకు అంకితం చేసింది.

## విశాఖలో చంద్రబాబు కుటుంబం రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబంపై వైసీపీ అధినేత జగన్ సంచలన ఆరోపణలు చేశారు. విశాఖపట్నంలో సుమారు రూ.5,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అధికార దుర్వినియోగంతో కబ్జా చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు హలో ఇండియాడ ఇది ఒక వేక్-అప్ కాల్" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చంద్రబాబు కుటుంబం సాగిస్తున్న భూ దోపిడీని దేశం గమనించాలని కోరారు.రుషికొండ సమీపంలో ఉన్న 54.79 ఎకరాల అత్యంత విలువైన భూమిని చంద్రబాబు తన కుటుంబ సభ్యుడైన విశాఖ ఎంపీ శ్రీభరత్‌కు అక్రమంగా కట్టబెట్టారని జగన్ ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ వేసిన ఈ భూములను ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ఉచితంగా బహుమానంగా ఇచ్చిందని ధ్వజమెత్తారు. నారా లోకేశ్ కు ఎలాంటి అధికార పరిధి లేకపోయినా, విద్యాశాఖ ద్వారా ఒక మెమో జారీ చేయించి తన తోడల్లుడికి భూములు కేటాయించేలా చక్రం తిప్పారని జగన్ మండిపడ్డారు. ఇది చంద్రబాబు కుటుంబ కుట్రలో భాగమేనని విమర్శించారు.

ఈ భూ కేటాయింపు తీర్మానాన్ని ఆమోదింపజేయడానికి చంద్రబాబు తీవ్ర ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడ్డారని జగన్ పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) సభ్యులను భయపెట్టి ఏకపక్షంగా ఆమోదించుకున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ప్రయత్నించిన వైసీపీ కార్పొరేటర్లపై భౌతిక దాడులు చేసి, బలవంతంగా బయటకు పంపించారని, ఈ దాడుల్లో పలువురు గాయపడినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని తెలిపారు. ఈ భూ దోపిడీని అమలు చేయడం కోసమే బీసీ యాదవ వర్గానికి చెందిన వైసీపీ మహిళా మేయర్‌ను తొలగించారని, కార్పొరేటర్లను కోట్లతో కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని బుల్డోజ్ చేశారని ఆరోపించారు.చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ ప్రభుత్వ ఆస్తులు మాయమవుతాయని, వారి కుటుంబ ఆస్తులు మాత్రం పెరుగుతాయని, ఇది ఒక పరిపాటిగా మారిపోయిందని జగన్ విమర్శించారు. చంద్రబాబు, లోకేశ్ తమ పాలనను ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు.

## బలూచిస్తాన్‌లో రెచ్చిపోయిన వేర్పాటువాదులు

- మొదటి పేజి తరువాయి

చెప్పుకుంటున్నారు. ఉగ్రవాదులు ఒకే సమయంలో వేర్వేరు నగరాల్లో ఉన్న సైనిక శిబిరాలు, ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు చేశారు.

సోషల్ మీడియాలో వచ్చిన వీడియోల ప్రకారం.. ఉగ్రవాదులు జనావాసాల్లోకి చొరబడి వాహనాలకు నిప్పంటించారు. రైఫిళ్లు పట్టుకుని రోడ్ల మీద తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. క్వెట్టా, గ్వాదర్, నుష్కి వంటి నగరాల్లో కాల్పులు, పేలుళ్లు జరిపారు.

దింతో ప్రాంతీయ రాజధాని అయిన క్వెట్టాలో పరిస్థితి చాలా దారుణంగా మారింది. బాంబు పేలుళ్లు, కాల్పులు ఆగకపోవడంతో అధికారులు ఆసుపత్రుల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. సరియాబ్ రోడ్డులో ఓ పోలీసు వాహనంపై దాడి చేసి ఇద్దరు అధికారులను చంపడమే కాకుండా, వాహనాన్ని తగలబెట్టారు. సైన్యం, ఇంటెలిజెన్స్ ఆఫీసులపై ఆత్మాహుతి దాడులు చేశామని, కొన్ని చోట్ల సైనిక శిబిరాల్లోకి కూడా చొరబడ్డామని దీూా ప్రకటించుకుంది. పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఈ ఘటనలను ధృవీకరించారు. ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోందని, ఇప్పటికే 37 మందిని మట్టుబెట్టామని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడేందుకు భద్రతా దళాలు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది.

## సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు తీవ్ర అసభ్య వ్యాఖ్యలు

ముఖ్యమంత్రి చంద్రబాబుపై తీవ్ర అసభ్య పదజాలంతో దూషణలకు దిగిన మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు శనివారం జిల్లా ఎస్పీకి అధికారికంగా ఫిర్యాదు చేశారు. అంబటిపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.వివరాల్లోకి వెళితే.. గుంటూరు జిల్లా గోరంట్లలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ అయిందంటూ 'మహాపాపం' పేరుతో టీడీపీ నేతలు ఇటీవల ఒక ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీని వెంటనే తొలగించాలని, లేదంటే తామే తొలగిస్తామని అంబటి రాంబాబు హెచ్చరించారు. చెప్పినట్టుగానే శనివారం ఉదయం గోరంట్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, ఆ తర్వాత ఫ్లెక్సీ వద్దకు వెళ్లేందుకు ఆయన సిద్ధమయ్యారు.ఈ విషయం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు భారీగా ఫ్లెక్సీ వద్దకు చేరుకున్నాయి. ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉండటంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ఫ్లెక్సీ వద్దకు రావద్దని అంబటికి సూచించారు. అయితే, ఆలయం నుంచి తిరుగు ప్రయాణమైన అంబటిని టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఆయన కారు దిగేందుకు ప్రయత్నించగా పోలీసులు నివారించారు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి లోనైన అంబటి రాంబాబు.. ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి అత్యంత దారుణమైన భాషలో దూషించారు.

పరిస్థితి చేయిదాటిపోతుండటంతో పోలీసులు అంబటిని అక్కడి నుంచి పంపించివేశారు. ఈ ఘటన అనంతరం గుంటూరులోని ఆయన నివాసం వద్ద కూడా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అంబటి వ్యాఖ్యలను 'అత్యంత దుర్మార్గం' అని మంత్రి కొల్లు రవీంద్ర, పార్థసారథి వంటి వారు తీవ్రంగా ఖండించారు. ఒక మాజీ మంత్రి అయి ఉండి, ముఖ్యమంత్రిపై ఇంతటి అనుచిత భాషను ఉపయోగించడం ఏమిటని టీడీపీ నేతలు మండిపడుతున్నారు.

## ఇ-సైకిళ్లపై భారీ రాయితీ..

### గిన్నిస్ రికార్డుతో ఏపీ సర్కార్ కొత్త చరిత్ర

ఏపీలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు పర్యావరణ హిత ఇ-సైకిళ్లను భారీ రాయితీపై అందిస్తోంది. ఈ క్రమంలో చిత్తూరు జిల్లా కుప్పంలో 24 గంటల వ్యవధిలో 5,555 ఇ-సైకిళ్లను పంపిణీ చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. పర్యావరణ హితమైన కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.రూ.10 వేల సబ్సిడీ.. రూ.25 వేలకే సైకిల్ ఇ-మోటరాడ్స్ అనే సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, రూ.35,000 విలువైన ఒక్కో ఇ-సైకిల్‌పై ప్రభుత్వం రూ.10,000 రాయితీ కల్పిస్తోంది. దీంతో ప్రజలు కేవలం రూ.25,000 చెల్లించి ఈ సైకిల్‌ను సొంతం చేసుకోవచ్చు. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే ఈ సైకిల్ 40 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని అధికారులు తెలిపారు. విశేషమేమిటంటే ఈ సైకిళ్లను కుప్పంలోనే ఇ-మోటరాడ్ సంస్థ అసెంబుల్ చేస్తోంది.సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఈ సైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తూంసీలోని ప్రజావేదిక వద్దకు ఆయన దాదాపు 3 కిలోమీటర్ల దూరం ఇ-సైకిల్‌పై ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం గిన్నిస్ రికార్డు సాధించినందుకు గాను చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ధృవీకరణ పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, కుప్పం ఒక కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిందని అన్నారు. "ఎన్నికల్లో సైకిల్‌కు ఓటేశారు, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం" అని పేర్కొన్నారు. ఇ-సైకిళ్లకు పైసా ఖర్చు లేకుండా ఇంట్లోనే ఛార్జింగ్ చేసుకోవచ్చని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.

## భారత్ పై ట్రంప్ 50 శాతం సుంకాలు...

భారతదేశం తన సొంత ప్రయోజనాలను కాదని, అమెరికా చెప్పే ప్రతిదానికి తలాడించదని యూఎస్ రిటైర్డ్ ఆర్మీ కల్నల్, రక్షణ రంగ నిపుణుడు డగ్లస్ మాక్‌గ్రెగర్ అన్నారు. సొంత ప్రయోజనాలకు రాజీపడి ఏ దేశం కూడా ఇతర దేశాలతో చర్చలు జరపబోదని అన్నారు. రష్యాతో వ్యాపారం చేస్తోందన్న కారణంతో భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు 50 శాతం సుంకాలు విధించడం ట్రంప్ మూర్ఖ మనస్తత్వానికి నిదర్శనమని మండిపడ్డారు.కొంతకాలంగా అమెరికా, భారత్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలపై డగ్లస్ స్పందిస్తూ, అమెరికా ఎప్పుడూ కూడా ప్రపంచ దేశాలు తమకు అనుకూలంగా ఉండాలని కోరుకుంటుందని, లేదంటే వ్యతిరేకంగా ఉన్నాయని భావిస్తుందని అన్నారు. అమెరికా చెప్పే ప్రతి అంశంతో లేదా అమెరికా చేసే ప్రతి దానితో భారత్ ఎప్పుడూ ఏకీభవించాలని చూడవద్దని అన్నారు.దశాబ్దాలుగా భారత్, రష్యా మిత్ర దేశాలుగా కొనసాగుతున్నాయని, ఇప్పుడు వాటిని కలిసి వ్యాపారం చేయవద్దంటే అవి అమెరికాను వ్యతిరేకించే అవకాశం ఉందని అన్నారు. "మీరు రష్యాతో వ్యాపారం చేస్తే కనుక మేం మీకు వ్యతిరేకం" అనేది మూర్ఖత్వమని అన్నారు. మలేసియా వంటి దేశాలు అమెరికాతో వాణిజ్య ఒప్పందం కోసం తమ ముఖ్య విధానాల విషయంలో కూడా రాజీపడాల్సి వచ్చిందని అన్నారు. ప్రపంచ దేశాలపై బెదిరింపులకు పాల్పడుతూ ఇష్టారీతిన సుంకాలు విధిస్తే అది అమెరికాకే నష్టమని అన్నారు.

## గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు

- మొదటి పేజి తరువాయి

8 వేలకు పైగా ప్రయోగాలు సఫలమయ్యాయని తెలిపారు. వ్యోమగాముల భద్రత దృష్ట్యా మూడు మానవ రహిత రాకెట్‌లను ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారని వెల్లడించారు.రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామని, గగన్‌యాన్ మిషన్ విజయవంతం చేయడమే అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. రెండో మానవరహిత రాకెట్ ప్రయోగం ఈ ఏడాది చివరలో ఉంటుందని తెలిపారు. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ చేపట్టగా, ఈ ప్రాజెక్టు తుది దశకు చేరిందని అన్నారు.మానవ సహిత స్పేస్ మిషన్‌లో భాగంగా మార్చిలో వ్యోమమిత్ర రోబోను అంతరిక్షంలోకి పంపనున్నారు. కాగా, 2027లో చేపట్టనున్న గగన్‌యాన్ మిషన్ కోసం వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా ఎంపికైన విషయం తెలిసిందే.

## కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ గుట్టురట్టు... ఇవిగో ఆధారాలు

- మొదటి పేజి తరువాయి

2019లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే టీటీడీ నెయ్యి సరఫరా నిబంధనలను అనర్హులకు అనుకూలంగా మార్చారని పయ్యావుల ఆరోపించారు. గతంలో సరఫరాదారులకు ఉండాల్సిన రూ.250 కోట్ల టర్నోవర్‌ను రూ.150 కోట్లకు, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి తగ్గించి కల్తీకి తలుపులు తెరిచారని విమర్శించారు. 2022లోనే నెయ్యి నాణ్యతపై అనుమానంతో మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ పంపగా, అందులో జంతు అవశేషాలున్నట్లు నివేదిక వచ్చిందని తెలిపారు. కానీ, నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి ఆ నివేదికను తొక్కిపెట్టి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు.ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయని మంత్రి తెలిపారు. ఈ వ్యవహారంలో సుమారు రూ.240 కోట్ల అవినీతి జరిగినట్లు ప్రాథమికంగా తేలిందన్నారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న ఈ కల్తీ కథలో కీలక వ్యక్తి అని, అతడు లీటరుకు రూ.25 చొప్పున లంచం డిమాండ్ చేసినట్లు సిట్ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. చిన్న అప్పన్న ఖాతాకు నేరుగా రూ.4 కోట్లు బదిలీ అయ్యాయని, దీని వెనుక ఉన్న పెద్ద తలలు ఎవరో తేలాల్సి ఉందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ప్రక్షాళన చేపట్టామని పయ్యావుల వివరించారు. నెయ్యి నమూనాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (చీణణదీ)కు పంపగా, అందులో జంతువుల కొవ్వు కలిసినట్లు శాస్త్రీయంగా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. సిట్ చార్జ్‌షీట్‌లోని 35వ పేజీలో కూడా ఈ విషయం స్పష్టంగా ఉందని చెప్పారు. ఇంత స్పష్టమైన నివేదికలు ఉండగా, వైసీపీ నేతలు తమకు క్లీన్‌చిట్ వచ్చిందంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

"దేవుడి విషయంలో తప్పు చేసి పశ్చాత్తాపం లేకుండా సంబరాలు చేసుకుంటున్నారు. మీకు జైళ్లు, బెయిళ్లు కొత్త కాదు, వాటిపై సంబరాలు చేసుకోండి కానీ, స్వామివారి విషయంలో అబద్ధాలు ఆడకండి" అని పయ్యావుల హితవు పలికారు. తిరుమల పవిత్రతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఈ వ్యవహారంలో దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నుంచి తిరిగి వచ్చాక, ఈ అంశంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

## ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణ స్వీకారం.. తొలి మహిళగా చరిత్ర

రాజ్యసభ ఎంపీ సునేత్రా పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రంలో ఆ పదవి వరించిన తొలి మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. ముంబైలోని లోక్‌భవన్‌లో, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సమక్షంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమెతో ప్రమాణం చేయించారు.

సునేత్రా పవార్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం లోక్ భవన్‌లో 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ నినాదాలు ప్రతిధ్వనించాయి. సునేత్రా పవార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. అజిత్ పవార్ దార్శనికతను సునేత్రా నెరవేరుస్తారని ఆయన ఆకాంక్షించారు. "మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన, ఈ బాధ్యతను చేపట్టిన మొదటి మహిళ సునేత్రా పవార్ జీకి శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆమె అవిశ్రాంతంగా పనిచేస్తారని మరియు దివంగత అజిత్‌దాదా పవార్ దార్శనికతను నెరవేరుస్తారని నేను విశ్వసిస్తున్నాను" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో చేసిన పోస్టులో పేర్కొన్నారు.

కాగా, ఇటీవల బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం చెందారు. దీనితో ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఆయన భార్య సునేత్రా పవార్‌ను ఎన్సీపీ వర్గాలు ఎన్నుకున్నాయి. దీంతో ఆమె ఈ రోజు ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

## ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ప్రజలతో మమేకమయ్యారు. శనివారం ఆయన బెగ్గిపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే స్వయంగా వెళ్లి, వారిని ఆప్యాయంగా పలకరించారు.గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వారి యోగక్షేమాలను విచారించి, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ముగ్గురు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందించారు.

మునెమ్మ అనే వృద్ధురాలికి వృద్ధాప్య పింఛను, చిన్నతాయమ్మ అనే మహిళకు వితంతు పింఛను, వెంకటరామప్పకు వృద్ధాప్య పింఛను అందజేసి వారికి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రే నేరుగా తమ ఇంటికి వచ్చి పింఛను అందించడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంలో భాగంగా సీఎం ఈ కార్యక్రమం చేపట్టారు.

## ఏప్రిల్ 30 నాటికి అయోధ్య రామాలయం అన్ని పనులు పూర్తి

- మొదటి పేజి తరువాయి

అవి పూర్తవుతాయని తెలిపారు. రూ.1,900 కోట్లకు గాను ఇప్పటి వరకు రూ.1,600 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ఏప్రిల్ 30 నాటికి పేపర్ వర్క్, బిల్లు చెల్లింపులు కూడా పూర్తవుతాయని అన్నారు. ఆ తర్వాత ఆలయం శ్రీరామ జన్మభూమి ఆలయ ట్రస్ట్ పరిధిలోకి వస్తుందని వెల్లడించారు.

# ఒక్క రోజు ముందే అందిస్తున్న పెన్షన్

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 31.
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల మేరకు ఈరోజు బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డు నందు పెన్షన్లు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి ఇంటి ఇంటికి తిరిగి పంపిణీ చేశారు అలాగే ఏమన్నా సమస్యలు ఉన్నాయ అని అడిగి తెలుసుకోవటం జరిగింది ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు



పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# టీటీడీ లడ్డు ప్రసాదం పై చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

## -జలదంకి మండల వైయస్సార్సీపి కన్వీనర్ ఇస్కా మదన్మోహన్ రెడ్డి

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 31
తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం తయారీలో నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వు కలిసిందనే ఆరోపణలు అబద్ధమని దర్యాప్తు సంస్థ సిబిఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో నిరూపితమైన దృష్ట్యా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు భక్తులకు క్షమాపణలు చెప్పాలని వైఎస్ఆర్సిపి జలదంకి మండల కన్వీనర్ ఇస్కా మదన్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జలదంకి లోని చెన్నకేశవ స్వామి ఆలయంలో పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో కలిసి కొబ్బరికాయలు కొట్టి లడ్డు ప్రసాదం పై చంద్రబాబు చేసిన నిందను పూర్తిగా తొలగించాలని ఆ దేవదేవుని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఉదయగిరి వైయస్సార్సీపి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల కన్వీనర్ మదర్ మోహన్ రెడ్డి తో పాటు జడ్పిటిసి



మేదరమెట్ల శివ లీల, వైఎస్సార్ సీపీ నాయకులు దేవరపల్లి రఘురామిరెడ్డి, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, సురే వెంకట శేషారెడ్డి, పులి మాల్యాద్రి, ఒంటేరు లక్ష్మీనరసారెడ్డి తదితరులు మాట్లాడారు. హిందూతత్వం, దైవ విశ్వాసాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం వంటి అత్యంత పవిత్రమైన అంశంపై ఆధార రహిత ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేయడం కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని అన్నారు. భక్తుల విశ్వాసాలను కాపాడడం, దేవాలయాల గౌరవాన్ని నిలబెట్టటం ప్రతి ఒక్కరు బాధ్యత అన్నారు. ఎవరైనా, ఎంత పెద్ద హోదాలో ఉన్న



ధర్మం, దైవ విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడితే సమాజం సహించదన్నారు. పవిత్రమైన దైవ స్వరూపాల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం భక్తుల విశ్వాసాలపై నేరుగా దెబ్బ కొట్టడమేనని, ఇటువంటి వ్యాఖ్యలు చేసిన వారు ఎవరైనా సరే శిక్షించబడాలని అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు రాజకీయ లబ్ధికోసం లడ్డు ప్రసాదం ను వాడుకున్నారని, భక్తుల మనోభావాలతో చెలగాటమాడారని ఆరోపించారు. టిడిపి జగన్మోహన్ రెడ్డి పై ఎన్ని కుట్రలు చేసినా ఆ దైవమే నిజా నిజాలు బయట పెట్టిందన్నారు. అబద్ధాలు విష ప్రచారాలతో వైఎస్సార్సీపీ ప్రభుత్వం పై చంద్రబాబు రచించిన కుట్ర చివరకు అబాసపాలు అయిందని అన్నారు. చివరకు నిజం గెలవడంతో టిడిపి నాయకులకు ఏం చేయాలో తెలియక తిక్క తిక్కగా మాట్లాడుతున్నారని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల



తో పాటు లడ్డు ప్రసాదం పై అసత్య ఆరోపణలు చేసిన టిడిపి నాయకులు చెంపలు వేసుకుని ప్రజలకు, భక్తులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుకు ఇకనైనా మంచి బుద్ధి ప్రసాదించమని ఆ వెంకటేశ్వర స్వామిని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తమ్మినేని సతీష్ నాయుడు, గుర్రం జగ్గయ్య, వాకా మాధవరెడ్డి కోర్సుపాటి రామిరెడ్డి, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి,దేవరపల్లి విజయ్ రెడ్డి, సోము సుందరరామిరెడ్డి, పులి బాబుల్ రెడ్డి, వేలమూరి శ్రీధర్ రెడ్డి, రామాల రమేష్ రెడ్డి, తుమ్మల శ్రీనివాసులు రెడ్డి, దేవరపల్లి ఈశ్వర్ రెడ్డి, పేతురు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నలంద స్కూల్ సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

## - విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు





కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 31
,కావలి పట్టణం కో-ఆపరేటివ్ కాలనీలోని నలంద స్కూల్లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు కళాశాల ఉపాధ్యాయులు,విద్యార్థినీవిద్యార్థులు, వార్డు నాయకులు, పేరెంట్స్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ స్టాల్స్‌ను పరిశీలించి, ప్రతి ప్రాజెక్ట్ గురించి ఆసక్తిగా




అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆలోచనా శక్తి, సృజనాత్మకతను ప్రశంసిస్తూ వారిని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, చిన్న వయస్సులోనే శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమం విద్యార్థుల ఉత్సాహం, ప్రతిభతో ఉత్సవ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# మోర్ల వారి పాలెంలో సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 31
కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ మూర్ల వారి పాలెం గ్రామంలో శనివారం గ్రామ టిడిపి నాయకుడు మోర్ల సురేష్ గౌడ్ సచివాలయ ఉద్యోగులతో కలిసి అవ్వ తాతలకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబు నాయుడు, కావలి నియోజకవర్గం అభివృద్ధి రథసారథి ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డిల ఆదేశాల మేరకు పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అవ్వ తాతలకు, వికలాంగులకు, వితంతువులకు ఫిబ్రవరి ఒకటో తేదీ ఇవ్వాల్సిన పింఛన్లను ఒకరోజు ముందుగానే అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పర్యవేక్షణలో కావలి నియోజకవర్గం ప్రగతి పథంలో పయనిస్తుందని అన్నారు.







# ముసలిపేడు గ్రామంలో ముందస్తుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారుల్లో ఆనందం

ఏర్పేడు ,పెన్ పవర్, జనవరి ,31 :
తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ముసలిపేడు గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒక రోజు ముందుగానే పంపిణీ చేయడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఏర్పేడు మండల టీడీపీ అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి



పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులు, మంచానికి పరిమితమైన లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ, తాజాగా మంజూరైన 7,994 వితంతు పింఛన్లతో కలిపి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 62.94 లక్షల మందికి పింఛన్ల లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో ముసలిపేడు యూనిట్ ఇంచార్జ్ మనోహర్ నాయుడు, కేశినేని సుబ్రహ్మణ్యం, టీడీపీ కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముందుగానే పింఛన్ల పండుగ- లబ్ధిదారుల్లో ఆనందం

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 31
జలదంకి మండలం బ్రాహ్మణక్రాక గ్రామంలో టిడిపి నాయకులు సీఎం చంద్రబాబు నాయుడు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ల ఆదేశానుసారం ఒకరోజు ముందుగానే సచివాలయ ఉద్యోగులతో కలిసి పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్ల పంపిణీ పై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు అవ్వ తాతల ఇళ్ల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పింఛన్ నగదును అందించారు. ఈ కార్యక్రమంలో



టిడిపి సీనియర్ నాయకుడు ఒంటేరు జయచంద్రారెడ్డి, బ్రాహ్మణక్రాక టిడిపి అధ్యక్షుడు పున్నం రోసి రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ముచ్చాల మధుసూదన్ రెడ్డి, బూత్ కన్వీనర్లు అక్కల శ్రీనివాసులు రెడ్డి, జిలుమూడి రవికుమార్ రెడ్డి, వేలమూరి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా రహదారి భద్రతా మాసోత్సవాల ర్యాలీ

గూడూరు, పెన్ పవర్, జనవరి,31:
గూడూరు పట్టణంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026 కార్యక్రమాల ప్రయోగంగా జిల్లా రవాణా, రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ (ఆర్ టి ఓ) అధికారులు శనివారం పెద్ద ఎత్తున రోడ్డు భద్రతా ర్యాలీని నిర్వహించారు. ఇది రహదారి భద్రత నియమాలపై ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రమాదాల నివారణకు దోహదపడడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రంలో డివిజన్ ఇంచార్జ్ నేతృత్వంలో అధికారులు, ఉద్యోగులు, మరియు జనసామాన్యులు కలిసి పాల్గొన్నారు. ర్యాలీ పట్టణ వ్యాప్తంగా సందేశాలతో ముందుకు వెళ్లింది, ప్రజలకు రహదారి నియమాలు పాటించడం, హెల్మెట్ ధారణ, స్పీడ్ నియంత్రణ వంటి భద్రత అంశాల గురించి అవగాహన పంచింది. ర్యాలీ లో పాల్గొన్నవారు ఉత్సాహంగా నినాదాలు ఈదుతున్నంతగా




రహదారి భద్రతపై సందేశాలు అందజేశారు. ఈ ర్యాలీ ద్వారా ప్రతీ వాహనదారు, యువతి, విద్యార్థి మరియు పాదచారులకు భద్రత నియమాలపై మరింత శ్రద్ధ పెంచేందుకు పిలుపునిచ్చారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేసుకుంటూ, దీనివల్ల రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గడంలో సహాయపడుతుందని అధికారులు తెలిపారు.



# ఉదయం 7 గంటలకే పింఛన్ పంపిణీ ప్రారంభం 8వ వార్డులో ఎం. సుబ్బయ్య నేతృత్వం

శ్రీకాళహస్తి , పెన్ పవర్ , జనవరి ,31:
జనవరి 31న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటలకు శ్రీకాళహస్తి పట్టణంలోని 8వ వార్డులో పింఛన్ దారులకు రూ.4,000 పింఛన్ మొత్తాన్ని ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు, 8వ వార్డ్ ఇన్‌చార్జ్ ఎం. సుబ్బయ్య నిర్వహించారు.

# ముక్కంటి దర్శనానికి వచ్చిన షర్మిల రాజకీయ సలహాదారుని కలిసిన కాంగ్రెస్ నేతలు



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,జనవరి ,31 :
తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం విచ్చేసి, అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన వైఎస్ షర్మిల రెడ్డి,రాజకీయ సలహాదారు పాల్వాయి రాఘవేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆంటోనీ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆంటోనీ, నాగరాజు, మహేష్, చిరంజీవి, మాస్, చరణ్ తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు

# జలదంకి శివాలయంలో ఘనంగా హిందూ సమ్మేళనం

## సుమారు 250 మంది హాజరు - భజనలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం.





కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 31
జలదంకి శివాలయంలో శనివారం హిందూ ధర్మ పరిరక్షణ, సంస్కృతి జాగృతి, జాతీయ భావన మరియు సమాజ ఐక్యత లక్ష్యంగా హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు 250 మంది హిందూ బంధువులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమంలో భాగంగా 8 భజన బృందాలు ఉత్సాహభరితంగా పాల్గొని,
రామనామ స్మరణ, శివనామ స్మరణతో భజనలు చేస్తూ శివాలయ ప్రాంగణాన్ని భక్తి వాతావరణంతో నింపాయి. భజనలతో ఆలయ పరిసరాలు మార్మోగి, పాల్గొన్న భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది.ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ===== ప్రముఖులు శ్రీ శేషా రెడ్డి మాట్లాడుతూ, "హిందూ" అనే పదానికి ఉన్న లోతైన అర్థాన్ని వివరిస్తూ, ఇద్దరితో ప్రారంభమైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (=====) నేడు 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని, దేశం, ధర్మం, సమాజం కోసం నిరంతర సేవలు అందిస్తున్న విధానాన్ని వివరించారు. దేశంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు హిందువులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్నాయని, వాటిని హిందూ సమాజం గుర్తించి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలియజేశారు.అదేవిధంగా వింజమూరు దుర్గాపీఠం నిర్వాహకులు శ్రీ భవానీ స్వామి మాట్లాడుతూ, హిందువులపై జరుగుతున్న దాడులు, బలవంతపు మతమార్పిడులు వంటి అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా మహిళలు ధర్మరక్షణలో ముందుండాలని, "ప్రతి మహిళ ఝాన్సీ రాణిలా ధైర్యంగా నిలవాలి" అంటూ మహిళలకు పిలుపునిచ్చారు.కార్యక్రమ నిర్వాహకులు వడ్డె శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, పొరుగు దేశాల కుట్రల వల్ల దేశ భద్రతకు ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం హిందువులనే లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న హింసాత్మక చర్యలను ప్రస్తావిస్తూ, ఇటీవల జమ్మూకాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ఉదాహరణగా పేర్కొన్నారు. హిందువు అనే కారణంతోనే ఏ విధమైన పాపం తెలియని అమాయకులను హతమార్చడం అత్యంత దారుణమని, ఇటువంటి ఘటనలకు ఎదురొడ్డి నిలవాలంటే హిందువులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమం అనంతరం పాల్గొన్న భజన బృందాలను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలోసురే రామచంద్ర రెడ్డి, చింతం శ్రీనివాసులు రెడ్డి, ముడి కిశోర్ రెడ్డి, సురే చెంచు రెడ్డి, గోసు ప్రసాద్, గోనుగుంట మధు, చిర్ర రాధాకృష్ణ రెడ్డి, దేవరపల్లి సుబ్బారెడ్డి, యదునందన రెడ్డి, శివరామి రెడ్డి, మణికంత, వంటేరు రాకేష్, బాలకోటయ్య, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమాచారం హక్కు చట్టం నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వంకాంగ్రెస్ నాయకులు

గూడూరు, పెన్ పవర్, జనవరి,31:
సమాజంలోని ప్రజల న్యాయవంతమైన సమాచార హక్కు అందిస్తుందన్న భావానికి, సమాచారం హక్కు చట్టం (ఆర్ టి ఐ యాక్ట్) కీలక ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం దీనిని నిర్వీర్యం చేస్తున్నదని గూడూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఈ మేరకు శనివారం పత్రికా సమావేశం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పంట శ్రీనివాసులు రెడ్డి, మాట్లాడుతూ సమాజానికి సరైన సమాచారానికి హక్కు అందించాల్సిన చట్టాన్ని ప్రభుత్వం సరైన రీతిలో అమలు చేయడంలేదని, ప్రజల న్యాయ హక్కులపై అవమానం జరుగుతోందని మండిపడ్డారు.
కూటమి ప్రభుత్వం ప్రజలకు సంబంధించి సమాచారం ఇవ్వడంలో వైఫల్యం కనబరుస్తోందని అన్నారు.
అంతే కాకుండా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కూడా సమాచార అభ్యర్ధనలకు ప్రభుత్వం సత్వరంగా సరైన సమాధానం ఇచ్చేలా చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. దీనివల్ల ప్రజలలో చట్టం పట్ల నమ్మకం పోతుందని,, ప్రభుత్వం దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
కాంగ్రెస్ పార్టీ ప్రజాభిప్రాయాన్ని పరిశీలించి, ఆర్ టీ ఐ చట్టం యొక్క అసలు ఉద్దేశాన్ని పునరుద్ధరించడానికి ఉద్యమాన్ని గట్టిగా ముందుకు తీసుకుపోతామని నాయకులు తెలిపారు

# నోరు పారేసుకునే వైసిపి నేతల నోళ్లు మూయించేలా చట్టం తీసుకురావాలి

**ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులను ఉద్దేశించి సంస్కార రహితంగా మాట్లాడుతున్నారు.**
**- ప్రజా క్షేత్రంలో పనికి రారని ప్రజలు ఛీకొట్టినా బుద్ధి రాలేదు.**
**- వైసిపి నేతల ఆగడాలు భరించలేకే కూటమి పార్టీలకు ప్రజలు 164 సీట్లిచ్చారు,**
**- విచక్షణ కోల్పోయి నోరు పారేసుకునే నేతలకు ప్రజలే మరోసారి బుద్ధి చెబుతారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**



నెల్లూరు జనవరి 31.
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్దేశించి వైసిపి నాయకులు అంబటి రాంబాబు సంస్కార రహిత వాఖ్యలపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఫైరయ్యారు. సభ్యతా సంస్కారాలు మరిచి నోరు పారేసుకునే వైసిపి నేతల నోళ్లు మూయించడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. వైసిపి నేతల ఆగడాలు భరించలేకే ఆ పార్టీ అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించి కూటమి పార్టీలకు ప్రజలు 164 సీట్లితో అధికారమిచ్చినా వైసిపి నేతలలో మార్పు రాలేదనన్నారు. విచక్షణ కోల్పోయి నోరు పారేసుకునే నేతలకు ప్రజలే మరోసారి బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మండిపడ్డారు.

# కూటమి నేతలకు సద్బుద్ధి ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామికి పూజలు చేసిన వైసీపీ నేతలు





గూడూరు, పెన్ పవర్, జనవరి,31
పవిత్రమైన తిరుమల తిరుపతి లడ్డూలకు వినియోగించే నెయ్యిలో కల్తీ జరిగిందంటూ కూటమి ప్రభుత్వ నాయకులు చేసిన దుష్ప్రచారం పూర్తిగా అసత్యమని అధికారులు స్పష్టం చేసిన నేపథ్యంలో, కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్,ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మేరిగ మురళీధర్ మాట్లాడుతూ, రాజకీయ లాభాల కోసం చంద్రబాబు నాయుడు కుటిల రాజకీయాలు చేస్తున్నారని, భగవంతునిని కూడా వదలకుండా తప్పుడు ప్రచారాలు చేయడం దురదృష్టకరమని విమర్శించారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసాలకు భంగం కలిగించే విధంగా లడ్డు వ్యవహారంపై విష ప్రచారం చేయడం అనైతికమని అన్నారు.అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, తిరుమల లడ్డులో ఎలాంటి కల్తీ జరగలేదని అధికారులు స్పష్టంగా తేల్చినప్పటికీ, కూటమి నేతలు ఇంకా అసత్య ప్రచారాలు చేస్తూ భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల కన్వీనర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# 2026 పోలీస్ డైరీ ఆవిష్కరణ



తిరుపతి/పెన్ పవర్/ జనవరి 31
తిరుపతి జిల్లాకు సంబంధించిన 2026 నూతన సంవత్సర పోలీస్ డైరీని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆవిష్కరించారు. పోలీస్ సిబ్బంది దినసరి విధుల నిర్వహణకు ఉపయోగపడే విధంగా ఈ డైరీని రూపొందించినట్లు తెలిపారు.ఈ పోలీస్ డైరీలో పోలీస్ సంక్షేమ కార్యక్రమాలు, నేర నిరోధక చర్యలు, రికవరీ విధులు, పోలీస్ సిబ్బందికి ఉపయోగపడే ప్రభుత్వ జీవోలు తదితర ముఖ్యమైన సమాచారాన్ని సమగ్రంగా పొందుపరిచినట్లు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ డైరీని రూపొందించారు.ఈ సందర్భంగా పోలీస్ అసోసియేషన్ సభ్యులను జిల్లా ఎస్పీ అభినందిస్తూ, సిబ్బందికి ఉపయోగపడే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, క్రైమ్ అడిషనల్ ఎస్పీ నాగభూషణరావు, ఎస్‌బీ డీఎస్పీ వెంకట్ నారాయణ, సీసీఎస్ డీఎస్పీ శ్యాంసుందర్, ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణమాచారి, ఏవో సురేష్ బాబు పాల్గొన్నారు. అలాగే పోలీస్ అసోసియేషన్ నాయకులు సోము, తిమ్మయ్య, శంకర్ రెడ్డి, నిరంజన్, రవి, బేబీ, మీనా, ప్రసాద్ రాజు, ఢిల్లీ రాణి, మునిరాజ, శేఖర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మిషన్ శక్తిసంబల్‌బేటీ బచావో బేటీ పడావోపై అవగాహన కార్యక్రమం



గూడూరు, పెన్ పవర్, జనవరి,31:
మిషన్ శక్తి సంబల్ బేటీ బచావో బేటీ పడావో వార్షిక ప్రణాళికలో భాగంగా శనివారం గూడూరు ప్రాజెక్టు అశోక్ నగర్ సెక్టార్ పరిధిలోని అంకమ్మ గుడి అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ సుజన మాట్లాడుతూ, ఈ పథకాలు మహిళల రక్షణ, భద్రత, సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్నవని తెలిపారు. మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.కార్యక్రమంలో సఖి కేంద్రం సేవలు, మహిళా హెల్ప్‌లైన్ 181, ఆడపిల్లల సంరక్షణ మరియు విద్య ప్రోత్సాహం, సుకన్య సమృద్ధి యోజన, ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన, బాల్య వివాహాల నివారణ, గృహహింస నిరోధక చట్టం తదితర అంశాలపై తల్లులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కె ఎస్‌కే రేష్మా, ఏఎన్ఎం రాధిక, అంగన్వాడీ కార్యకర్తలు ఉమ, తులసి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయానికి రూ.90 లక్షల వైద్య పరికరాల విరాళం

## -అల్కెమ్ ఫౌండేషన్ ప్రశంసనీయం




తిరుపతి/పెన్ పవర్/జనవరి 31
శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయానికి ముంబైకు చెందిన అల్కెమ్ ఫౌండేషన్ రూ.90 లక్షల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను విరాళంగా అందించింది. అల్కెమ్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మధురిమ సింగ్ శనివారం ఉదయం ఈ పరికరాలను టిటిడి జేఈవో (ఆరోగ్యం అండ్ విద్య) డా. ఎ. శరత్‌కు అధికారికంగా అందజేశారు.విరాళంగా అందించిన వైద్య పరికరాల్లో హైఎండ్ వెంటిలేటర్లు 4, పేషెంట్ మానిటర్లు 4, హ్యూమిడిఫయర్లు 4, హెచ్‌ఎఫ్ఎన్‌సీ (హై ఫ్లో నాసల్ కేన్యులా) పరికరాలు 4 ఉన్నాయి.
ఈ సందర్భంగా జేఈవో డా. ఎ. శరత్ మాట్లాడుతూ, చిన్నపిల్లల హృదయ సంబంధిత చికిత్సల్లో ఈ పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న నూతన చిల్డ్రన్స్ ఆసుపత్రికి అవసరమైన పరికరాలను విరాళంగా అందించేందుకు అల్కెమ్ ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. అల్కెమ్ ఫౌండేషన్ మరింత అభివృద్ధి సాధించాలని, శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహం వారికి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మధురిమ సింగ్‌ను శాలువాతో సత్కరించి, శ్రీ వేంకటేశ్వర స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ డా. శ్రీనాథ రెడ్డి, ఆర్ఎంఓ డా. భరత్, అల్కెమ్ ఫౌండేషన్ ప్రతినిధులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు



## ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లతో అవ్వ తాతలకు ఆర్థిక భరోసా

### -టీడిపి మండల అధ్యక్షుడు సంచి. కృష్ణయ్య

పెళ్లకూరు, పెన్ పవర్, జనవరి 31

కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు అవ్వ తాతలకు ఆర్థిక భరోసా ఇస్తున్నాయని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సంచి.కృష్ణయ్య అన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆదేశాల మేరకు మాజీ ఎంపీ నెలవాల సుబ్రహ్మణ్యం సూచనలతో శనివారం పెళ్లకూరు మండలంలోని కోత్తురు గ్రామంలో ఆయన ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంచి. కృష్ణయ్య మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు,వికలాంగులు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 31వ తేదీనే పెన్షన్లు పంపిణీ చేయడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మారాబత్తిన. గురవయ్య తదితరులు ఉన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత






పొదలకూరు పెన్ పవర్ జనవరి 31.

పొదలకూరు మండలం తాటిపర్తి సమీపంలోని కనుపూరు కాలవ కట్ట నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను పొదలకూరు పోలీసులు అడ్డుకున్నారు. తాటిపర్తి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వరదాపురంలోని సీలింగ్ పొలంలో రెండు రోజులుగా మట్టితోలి చదును చేసే ప్రయత్నం చేస్తున్నాడు. ఇందులో భాగంగా సమీపంలోని కనుపూరు కెనాల్ కట్ట నుంచి అక్రమంగా మట్టి తరలిస్తుండగా గ్రామస్తులు ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించారు. కాలువ కట్ట మట్టి తరలిస్తే కట్ట భద్రతకు ప్రమాదమని భావించిన ఇరిగేషన్ అధికారులు పొదలకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై మహమ్మద్ హనీఫ్ తన సిబ్బందితో వెళ్లి అక్రమంగా మట్టి తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు ఒక జెసిబిని పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేశారు. అయితే మట్టి తోలుకుంటున్న ఆ వ్యక్తి తమకు ఏఎమ్మార్ (కూవీ= )సమస్థ అనుమతులు ఉన్నాయని ఎక్కడినుంచైనా తోలుకోవచ్చని పోలీసులకు వివరించాడు. దీనిపై పొదలకూరు పోలీసులు విచారణ జరుపుతున్నారు

## ఎమ్మెల్యే చొరవతో కీలపట్లకు తీరిన త్రాగునీటి కష్టాలు



పలమనేరు,పెన్ పవర్, జనవరి 31,

గంగవరం మండలం లోని కీలపట్ల గ్రామస్తులు సంవత్సరాలుగా త్రాగునీటికి పడుతున్న కష్టాలు తీరినట్లేనని గ్రామస్తులు,టీడీపీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కీలపట్లలో వేసిన బోరు సఫలం అయ్యిందని సర్పంచ్ చంద్రశేఖర్ అన్నారు.ఈ కార్యక్రమానికి మండల నాయకులు వచ్చి, పూజలు చేసి సంతోషం వ్యక్తం చేశారు.ఇందులో గంగవరం మండల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,మండలపార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ప్రతాప్ కుమార్ రెడ్డి,ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ శివరామిరెడ్డి,అలాగే కీలపట్ల కూటమి నాయకులు పాల్గొన్నారు.



## నిత్య హోమార్చనలో అందరికీ అవకాశం

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 31.

జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షి తాయి వర్ల ఆలయంలో ఆదివారం నుంచి నిత్య హోమార్చన ప్రారంభిస్తున్నట్లు కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడించారు శనివారం అమ్మవారి దర్శనం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆలయంలో సామాన్య భక్తులకు అవకాశం కల్పించేలా శ్రీ కామాక్షి నిత్య హోమార్చిన ప్రారంభించినట్లు వెల్లడించారు నిత్యం జరిగే ఈ హోమంలో రోజుకు మూడు కుటుంబాలకు అవకాశం ఉంటుందన్నారు హోమంలో పాల్గొనదల్చిన భక్తులు ముందుగా ఆలయంలో తమ పేరున రసీదు తీసుకోవాల్సి ఉంటుందన్నారు అదేవిధంగా ప్రతి నెల బహుళ త్రయోదశి నాడున స్వామివారికి ఎదురుగానున్న అధికార జాతి నందీశ్వరునికి అభిషేకాలు కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు ఈ అభిషేకాలు ప్రతినెల జరుగుతాయని భక్తులు రెండు కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అశోక్ రెడ్డి ఈవో శ్రీనివాస్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్త వ్యక్తులతో మాట్లాడవద్దు

**ముని్సపల్ చైర్మన్ మోర్ల సుప్రజా మురళి.**



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 31.

విద్యార్థినులు కొత్త వ్యక్తులతో మాట్లాడవద్దని పరిచయం లేకుండా కొత్త వ్యక్తులు చెప్పే మాటలు కూడా వినవద్దని బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్మన్ మోర్ల సుప్రజా మురళి బాలికలను హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా పై స్థానిక బాలికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు పరిచయం లేని వ్యక్తులు చెప్పే మాటలు నమ్మి మోసపోయి వారి వెంట వెళ్లకుండా విద్యార్థినిలు జాగ్రత్తగా ఉండాలని ఇతవు పలికారు ఎవరైనా పదేపదే మాట్లాడేందుకు ప్రయత్నిస్తే ఉపాధ్యాయులకు గాని తల్లిదండ్రులకు గాని చెప్పాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు

## పాటూరు గ్రామంలో టిడిపి కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



కోవూరు పెన్ పవర్ జనవరి 31.

కోవూరు మండలం పాటూరు గ్రామంలో ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు ప్రముఖుల కుటుంబ సభ్యులను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరామర్శించారు. రాకాతి గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించిన టిడిపి కార్యకర్త 4వ వార్డు సభ్యుడు రాకాతి పుల్లయ్య గారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన యనమల రాజశేఖర్ కుటుంబాన్ని ఎమ్మెల్యే ఓదార్చారు. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.క్యాన్సర్ వ్యాధితో పోరాడి మరణించిన సిట్టం సెట్టి జయమ్మ కుటుంబాన్ని కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కష్టకాలంలో ఉన్న వారి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు

## అసలు నిజమేంటో తెలిసింది కూటమి కుట్ర తేలిపోయింది



పలమనేరు,పెన్ పవర్,జనవరి 31,

అసలు నిజమేంటో తెలిసింది కూటమి కుట్ర తేలిపోయిందని పట్టణ వైసిపి నాయకులు హేమంత్ కుమార్ రెడ్డి అన్నారు.తిరుమల లడ్డూ ప్రసాదంలో ఎలాంటి జంతువుల కొవ్వు కలవలేదని సిట్ (సీబీఐ)సుప్రీం కోర్టుకు నివేదిక సమర్పించడంతో నిజం బహిర్గతమైంది.ఈ నేపథ్యంలో పలమనేరు పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి,జిల్లాపార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటేగౌడ ఆదేశాల మేరకు పలమనేరు నియోజకవర్గ వైయస్సార్సీపీ శ్రేణులు తిరుమల లడ్డూ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం చేసిన విష ప్రచారానికి వ్యతిరేకంగా శనివారం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,కొబ్బరికాయలు కొట్టి తమభక్తిని చాటుకున్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై కూటమి ప్రభుత్వం కావాలనే చేసిన అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు.కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా జరిగిన దుష్ప్రచారాలు పూర్తిగా అబద్ధమని తేలిందని, ఇకనైనా కూటమి నాయకులు ఇలాంటి ప్రచారాలకు స్వస్తి పలకాలని నాయకులు హితవు పలికారు. ఇందులో నాయకులు చెంగారెడ్డి,బాలాజీ నాయుడు,ప్రహ్లాద, మురళి,హేమంత్, వీరభద్ర,నరేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## బూతుల రాజకీయాలకు వైసీపీ తలంపు

### -టీడీపీ నేత ఉమేష్ రావు ఫైర్



శ్రీకాళహస్తి , పెన్ పవర్, జనవరి ,31:

తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు అంబటి రాంబాబుపై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అంబటి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రాజకీయ విమర్శలకు హద్దులు దాటుతూ కుటుంబ సభ్యులను, ముఖ్యంగా తల్లిని ఉద్దేశించి మాట్లాడటం అనాగరికతకు నిదర్శనమని అన్నారు. వైసీపీ నేతలు మళ్లీ బూతుల సంస్కృతిని రాజకీయాల్లోకి తీసుకొస్తున్నారని ఆరోపించారు. అంబటి రాంబాబును రాజకీయంగా బహిష్కరించాలని పౌర సమాజానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనంలో సినీ దర్శకుడు గోపాల్ రెడ్డి, టిడిపి నేత నరసారెడ్డి



శ్రీకాళహస్తి , పెన్ పవర్ , జనవరి ,31 :

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రముఖ సినీ దర్శకులు గోపాల్ రెడ్డి, కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనానికి విచ్చేశారు. వారి వెంట కనిగిరి నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ నరసారెడ్డి, కూడా కుటుంబ సభ్యులతో ఆలయానికి వచ్చారు.ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు అతిథులకు సాదర స్వాగతం పలికారు. అనంతరం భక్తులకు రాహుకేతు పూజలు, అంతరాలయ దర్శనం, వేద పండితుల ఆశీర్వచనంలను సంప్రదాయబద్ధంగా ఏర్పాటు చేశారు.ఈ పవిత్ర కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పూర్తి కాబోతున్న గుంటపల్లి కాలువ





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 31.

బుచ్చి. మున్సిపాలిటీలోని నాలుగో వార్డు బైపాస్ రోడ్ లోని రెయిన్బో స్కూల్ దగ్గర నుడా నిధులు 50 లక్షల రూపాయల వ్యయంతో పూర్తి కాబోతున్న నూతనంగా నిర్మిస్తున్న గుడిపల్లి కాలువ ఆర్ సి సి కాంక్రీట్ వాల్ నిర్మాణ పనులను, అదేవిధంగా బెజవాడ గోపాల్ రెడ్డి పార్కు దగ్గర నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవన నిర్మాణ పనులను, పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ ఎరుటపల్లి వెంకట శివ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ బెలూమ్ మల్లారెడ్డి, టిడిపి నాయకుడు మోర్ల మురళి, కాంట్రాక్టర్ వెంకట శేషయ్య పాల్గొన్నారు....

## పారదర్శక పాలన దిశగా అడుగు

### -ఎస్పీ, జిల్లా రిజిస్ట్రార్‌లను కలిసిన ఎఫ్ ఆర్ టి ఐ నేతలు



తిరుపతి , పెన్ పవర్ , జనవరి ,31 :

ఎఫ్ ఆర్ టి ఐ జాతీయ గౌరవ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్, జాతీయ అధ్యక్షులు మట్టా ప్రసాద్ సూచనల మేరకు, జాతీయ సంయుక్త కార్యదర్శి కుప్పాల అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో ఎఫ్ ఆర్ టి ఐ నాయకులు తిరుపతిలో అర్బన్ ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్‌ను కలిశారు.
ప్రజలకు ఆర్‌టీఐ చట్టంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ద్వారా సామాన్య ప్రజలకు పారదర్శకంగా అందే సేవలు, ఆర్‌టీఐ ద్వారా కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులో అందించాలని ఎఫ్ ఆర్ టి ఐ నేతలు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఎస్పీ సుబ్బరాయుడు, అన్ని పోలీస్ స్టేషన్ల నుంచి గడువులో సమాచారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం తిరుపతి జిల్లా తుడా కార్యాలయం ఎదుట ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ ఆర్. కుమార్‌ను కలిసి ఎఫ్ ఆర్ టి ఐ క్యాలెండర్ అందజేశారు. ప్రజలకు అవినీతి లేకుండా సేవలు అందించాలని, ఆర్‌టీఐ దరఖాస్తులకు అవసరమైన కోర్టు ఫీజు స్టాంపులు అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల కౌంటర్లలో అందుబాటులో ఉంచాలని కోరారు.దీనిపై జిల్లా రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందిస్తూ, జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కోర్టు ఫీజు స్టాంపులు కౌంటర్లలో అందుబాటులో ఉంచుతామని, ఆర్‌టీఐ ద్వారా వచ్చిన సమాచారాన్ని నిర్ణీత గడువులో దరఖాస్తుదారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. అలాగే సీఎం ఫోటోతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోను కూడా ఛాంబర్‌లో ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ టి ఐ జాతీయ, రాష్ట్ర, జిల్లా, నగర కమిటీ నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.





# 1వ తేదీ రాష్ట్ర ప్రజలకు పండగ

, పెన్ పవర్, జనవరి 31

16వ డివిజన్ గుర్రాల మడుగు సంగం నందు మంత్రి నారాయణ పెన్షన్ల పంపిణి కార్యక్రమం శ్రీకారం చుట్టారు

మహిళలు మంత్రి కి ఘన స్వాగతం పలికారు. మంత్రి చేతులు మీదు గా పెన్షన్లను పంపిణి చేసారు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాటప్రకారం 4 వేల పెన్షన్ అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబు

ఒక్క 16 వ డివిజన్ లో 497 మందికి 21,42,500 పంపిణీ చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఒకేరోజులో 90 శాతం పెన్షన్ ల పంపిణీ జరుగుతోందని, 34 వేల కోట్లు పెన్షన్ ల కోసం ఖర్చువుతోదన్నారు. భారత దేశంలో ఎక్కడా కూడా ఇంత మొత్తంలో ఇవ్వటం లేదని మంత్రి తెలిపారు. ఆర్ధిక పరిస్థితి బాగలేకున్నా సీఎం కున్న అపార అనుభవంతో హామీలు అమలు చేస్తున్నారని ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని అర్ధం చేసుకుని ఆశీర్వదించాలని కోరారు.

# కుష్టువ్యాధి వ్యాధి రహిత గ్రామాలే లక్ష్యం




పలమనేరు,పెన్ పవర్,జనవరి 31, కుష్టువ్యాధి వ్యాధి రహిత గ్రామాలే అందరి లక్ష్యం కావాలని,కుష్టు వ్యాధిని సమాజం నుండి జీరో కేస్ చేయాలని కుష్టువ్యాధిపై అవగాహన నిర్వహించి అడిషనల్ డి.ఎం.అండ్ హెచ్.ఓ,వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు.శనివారం కొలమాసనపల్లె ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెంగరగుంట ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ.. 30వ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధిని గ్రామ పంచాయతీల నుండి జీరో కేస్ చేయాలని ప్రజల సహకారంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అంతే కాకుండా ప్రతి గ్రామ పంచాయతీ నందు సచివాలయం పరిధిలో అన్ని పాఠశాలల నందు స్పర్శ అవగాహన సదస్సును నిర్వహించి స్పర్శలేని మచ్చలను కనుగొనాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సస్పెక్టెడ్ కేసెస్ ఏదైనావస్తే వెంటనే వైద్యసిబ్బంది వాటిని పరిశీలించి మెడికల్ ఆఫీసర్ దగ్గరకు తీసుకొని వెళ్లి ముందస్తు చికిత్సను ప్రారంభించవలసిందిగా ఆయన సూచించారు.ఇందులో జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ హనుమంతురావు,జిల్లాసర్వేలెన్స్ ఆఫీసర్ డాక్టర్ అనిల్,ప్రధాన ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం,హెల్త్ సూపర్ వైజర్ మధు,వైద్యసిబ్బంది అశ్విని,ఆశ సెల్వి పాల్గొన్నారు.

# 6వ. వార్డు లో కొత్త పెన్షన్ పంపిణీ గుత్తా



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 31. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలతో ఈరోజు ఒకటో తేదీ ఇవ్వాల్సిన పెన్షన్ ఒకటో తేదీ సెలవు దినం కారణంగా పేదవాళ్లు ఇబ్బందులకు గురి కాకూడదు అనే ఉద్దేశంతో ఒకరోజు ముందుగానే పెన్షన్ రాష్ట్రంలో లబ్ధిదారులందరికీ ముందుగానే ఇవ్వాలని తెలియజేయడం జరిగింది.

కావునా ఈరోజు బుచ్చి మండలం ఖాజా నగర్ 6వ వార్డులో కొత్త పెన్షన్ ను టౌన్ అధ్యక్షులుగుత్తా శ్రీనివాసులు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పాము కాటుతో వ్యక్తి మృతి



పెళ్లకూరు, పెన్ పవర్, జనవరి 31

వ్యవసాయ పొలాలలో పచ్చి గడ్డి కోయడానికి వెళ్లిన ఓ వ్యక్తి పాముకాటుకు గురై మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తాళ్వాయిపాడు గిరిజన కాలనీలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల మేరకు పెళ్ళకూరు మండలం తాల్వాయిపాడు గిరిజన కాలనీకి చెందిన సత్యవేటి వీరయ్య (45) మేకలను మేపుకుంటూ జీవిస్తుంటారు. ఆయనకు భార్య ఐదు మంది పిల్లలు ఉన్నారు. శనివారం మధ్యాహ్నం మేకలకు పచ్చి గెడ్డి కోసేందుకు పెన్నేపల్లి వ్యవసాయ పొలాల గట్లుపై కోస్తుండగా పాము కాటేసింది. స్థానికులు, కుటుంబ సభ్యులు గమనించి నాయుడుపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ గంగాబత్తిన రామకృష్ణ గిరిజన కాలనికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# నూతన టిడిపి అధ్యక్షులకు అభినందనలు తెలిపిన టిడిపి నేత కరీంబాయి చెంచయ్య



నాయుడుపేట, పెన్ పవర్, జనవరి 31

సూళ్లూరుపేట నియోజకవర్గం లోని పలు మండలాలు, పట్టణాలకు తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన నేతలకు నాయుడుపేట పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు కరీంబాయి చెంచయ్య అభినందనలు తెలియజేశారు.శనివారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నూతన పార్టీ అధ్యక్షులను ప్రకటించిన విషయం తెలిసిందే.సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో పార్టీ మండల పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన వారికి కరీంబాయి చెంచయ్య ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారు. నాయుడుపేట పట్టణ అధ్యక్షులుగా షేక్ రఫీ,మండల పార్టీ అధ్యక్షులుగా కామిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి,పెళ్లకూరు మండల పార్టీ అధ్యక్షులుగా సంచి కృష్ణయ్య,ఓజిలి మండల పార్టీ అధ్యక్షులుగా వెంకటసుబ్బయ్య, దొరవారి సత్రం మండల పార్టీ అధ్యక్షులుగా శ్రీనివాసులు నాయుడు,తడ మండల పార్టీ అధ్యక్షులుగా సెల్వం లను పార్టీ అధిష్టానం అధ్యక్షులుగా ప్రకటించిన వారికీ కరీంబాయి చెంచయ్య అభినందనలు తెలియజేశారు.పార్టీ బలోపేతానికి నూతన పార్టీ అధ్యక్షులకు తమ సహకారం అందిస్తామని ఆయన తెలియజేశారు

# క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలి

## - రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి



గంగవరం పెన్ పవర్ జనవరి 31: బాలికలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, పాఠశాలలో, వసతి గృహాల్లో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహాన్ని, పాఠశాల ను పరిశీలించారు. . బాలికలకు అందిస్తున్న సౌకర్యాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వసతి సదుపాయిలు, తాగునీటి సమస్య, మరుగుదొడ్లు నిర్వహణ, భోజన వసతి, బాలికల ఆరోగ్య పరిస్థితులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తొలిసారిగా పాఠశాలకు విచ్చేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ బొజ్జిరెడ్డి నీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీరాణి, డిప్యూటీ వార్డెన్ మడకం లావణ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు, పీడీ చిన్నపాప. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రావణ బాబు.




గుంటూరు జిల్లా తెనాలి , పెన్ పవర్, జనవరి 31

ఈనెల మూడో తేదీ మంగళవారం చెంచుపేట కోగంటి శివయ్య మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో జరగనున్న పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను శనివారం ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు, డిపిఎం డాక్టర్ బి శివరామ ప్రసాద్ తదితరులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి తో కలిసిపరిశీలించారు. రాష్ట్ర మంత్రులు ప్రజాప్రతినిధులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పలువురు పాల్గొననున్న ఈ కార్యక్రమానికి సంబంధించి చేయవలసిన ఏర్పాట్లను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల వినియోగదారుల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు రాష్ట్ర జిల్లా వైద్య శాఖ అధికారులు పాల్గొననున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ షేక్ ఇస్మాయిల్, ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి , ఆఫ్తాల్మిక్ ఆఫీసర్లు ఎం ఆశీర్వాదం వి.యల్ వినోద్ బాబు , అప్పారావు ,ఏఎన్ఎం కే. సువార్త వాణి, ఆశా వర్కర్ నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు..

## అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేసిన..- టిడిపి సీనియర్ నాయకులు గాలి రమేష్ నాయుడు...





పెళ్లకూరు, పెన్ పవర్, జనవరి 31

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసిపి నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సరికాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని టిడిపి సీనియర్ నాయకులు గాలి రమేష్ నాయుడు డిమాండ్ చేశారు.గాలి రమేష్ నాయుడు మాట్లాడుతూ 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి ప్రపంచ దేశాల్లో తెలుగువారికి గుర్తింపు తీసుకు వచ్చిన వ్యక్తి దేశ రాజకీయాలను శాసించగల వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలో ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్న వ్యక్తిని వైసీపీ నేత అంబటి రాంబాబు దూషించడం అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని గాలి రమేష్ నాయుడు డిమాండ్ చేశారు.

01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసీఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

# కన్నుల పండువగా జగన్నాథ రథయాత్ర

## భారీగా తరలివచ్చిన భక్తజనం

## రథయాత్రను ప్రారంభించిన విపిఆర్ దంపతులు

## దైవ చింతనతోనే సన్మార్గం సాధ్యం

## ప్రతి ఇంట్లో భగవద్గీత వినిపించాలి

నెల్లూరు పెన్ పవర్ జనవరి 31.

ఇస్కాన్ అంతర్జాతీయ స్థాయిలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తోంది దైవ చింతనతో మన చింతలన్నీ మాయం అవుతాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతమ్మ అన్నారు. శనివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ సమీపం నుంచి 13వ జగన్నాథ రథయాత్ర కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నెల్లూరు ఇస్కాన్ ప్రతినిధి సుఖదేవ్ స్వామితో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. జగన్నాథ రథయాత్రకు వేమిరెడ్డి దంపతులు 6 లక్షల విరాళం అందించిన విషయం విదితమే.




ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. దేవుడిని ప్రజల వద్దకు చేర్చేలా ఈ రథయాత్రను ఇస్కాన్ సంస్థ నిర్వహిస్తోందన్నారు. గత ఏడాది రథయాత్రలో పాల్గొనలేకపోయానని, ఈ సారి అవకాశం వచ్చిందన్నారు. 1966లో ఏర్పాటు అయిన ఇస్కాన్ దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. నిరుపేదలకు ఉచితంగా భోజనం కూడా అందిస్తోందని చెప్పారు. భగవద్గీతను ప్రతి ఇంటికి చేర్చేలా వారు చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయన్నారు. భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదివి ఆచరించాలని సూచించారు. ఈ రథయాత్రలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. ఇస్కాన్ సంస్థ చేపట్టిన 13వ జగన్నాథ రథయాత్రలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. భగవంతుడి కార్యక్రమానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. ఇస్కాన్ సంస్థ అక్షయపాత్ర ద్వారా ఎంతో మంది ఆకలి తీర్చుతోందన్నారు కార్యక్రమంలో నెల్లూరు టౌన్ ఏ ఎస్ పి దీక్ష టిడిపి నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి కేతిరెడ్డి వినోద్ రెడ్డి హరి రెడ్డి పోరా ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు



# రాజ్యసభకు బొత్స- అసెంబ్లీకి కుమార్తె

**విజయనగరం, జనవరి 31 పెన్ పవర్:** సీనియర్ నేత బొత్స సత్యనారాయణ తన రాజకీయ వారసత్వా న్ని రంగంలోకి దించుతున్నారు. బొత్స కుమారుడు ఆయన వారసుడిగా వస్తారని అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆయన కుమార్తె తెరపైకి వచ్చారు. ఇప్పటికే ఆమె తండ్రి వెంట రాజకీయ సమావేశాలకు హాజరవుతున్నారు.బొత్స సత్యనారా యణ.. ఉమ్మడి ఏపీలో కానీడ ఇప్పుడు ప్రస్తుత రాష్ట్రంలో కానీ సీనియర్ రాజకీయ నేతల్లో ఒకరు. ఐదుసార్లు మంత్రిగా పనిచేసిన ఆయన, బొబ్బిలి ఎంపీగా.. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్‌గా కూడా ఉన్నారు. ఉత్తరాంధ్ర రాజకీయాలను ప్రభావితం చేసిన బొత్స.. ప్రస్తుతం మండలిలో ప్రతిపక్షనేతగా ఉన్నారు. విజయనగరం జిల్లాను శాసించిన ఆయన మొన్నటి ఎన్నికల్లో చేదు అనుభవం ఎదుర్కొన్నారు. అయినప్పటికీ ఇప్పటికీ ఆ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో బొత్స కుటుంబం ప్రభావితం చేయగలుగుతంది. ఆయన భార్య ఝాన్సీ రెండు సార్లు ఎంపీగా గెలుపొందగా.. సోదరుడు అప్పలనర్సయ్య ఎమ్మెల్యేగా.. తన మేనల్లుడు చిన్న శ్రీను ముఖ్య రాజకీయ నేతగా ఉన్నారు.వైఎస్ మరణం తర్వాత జరిగిన పరిణామాల్లో ముఖ్యమంత్రిగా ఈయన పేరు కూడా పరిగణలోకి తీసుకున్నారు. వైఎస్ హయాం నుంచీ తిరుగులేని నేతగా ఉన్న ఆయన ప్రస్తుత రాజకీయ పరిస్థితులతో కాస్త నెమ్మదించారు.ప్రస్తుతం ఎమ్మెల్యేగా లేకపోవడం.. మండలి వైపు వెళ్లిపోవడంతో రాజకీయాల్లో తన కుటుంబాన్ని మరింత యాక్టివ్ చేయాలన్న ఉద్దేశ్యంతో ఆయన అనూహ్యంగా తన కుమార్తెను తీసుకొచ్చారు. బొత్స సత్యనారాయణ కుమారుడు సందీప్, కుమార్తె అనూష ఇద్దరూ వైద్యులే. కొంత కాలం తండ్రితో కలిసి రాజకీయాల్లో ఉన్నప్పటికీ సందీప్ అంత చుర్గాగా పాల్గొనలేదు. వైద్య వృత్తి ప్రాక్టీస్ చేస్తున్న ఆయనకు రాజకీయాలపై అంత ఆసక్తి చూపడం లేదని తెలిసింది. ఎంబీబీఎస్ చదివిన అనూష ఈమధ్య తండ్రితో కలిసి రాజకీయ సమావేశాల్లో పాల్గొంటున్నారు. ఇంట్లో జరుగుతున్న ముఖ్య నేతల మీటింగ్‌లకే కాదు.. నియోజకవర్గ కార్యకర్తల సమావేశాలకు కూడా అటెండ్ అవుతున్నారు. మంగళవారం గరివిడిలో జరిగిన వైసీపీ చీపురుపల్లి నియోజకవర్గ సమావేశానికి తండ్రితో కలసి వచ్చారు.బొత్స సత్యనారాయణను రాజ్యసభకు పంపే యోచనలో వైసీపీ నాయకత్వం



ఉన్నట్లు తెలుస్తోంది. అప్పుడు నియోజకవర్గ బాధ్యతలను కుమార్తెకు అప్పగించాలనుకుంటున్నారు. అందుకు ఆమెను ఇప్పటి నుంచే సిద్ధం చేస్తున్నారు. అయితే ఈ మధ్యలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమెను పోటీ చేయిస్తారని కూడా ప్రచారం జరుగుతోంది. చీపురుపల్లి పరిధిలోని ఓ మండలం నుంచి ఆమె జెడ్పీటీసీగా పోటీ చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం జిల్లా అంతటా టీడీపీ ఎమ్మెల్యేలే ఉండటంతో జెడ్పీ పీఠంపై వైసీపీకి ఆశలు లేవు కానీ.. అసెంబ్లీ ఎన్నికల సమయానికి జెడ్పీటీసీ పనిచేసిన అనుభవం పనికొస్తుందని భావిస్తున్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఉపఎన్నికల దిశగా అడుగులు

**విజయవాడ, జనవరి 31 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ప్రస్తుతం తీవ్ర ఉత్కంఠతో సాగుతున్నాయి. అధికార కూటమి ప్రభుత్వానికి ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి మధ్య పోరు రోజురోజుకూ మరింత కఠినంగా మారుతోంది. గత దాదాపు ఇరవై నెలలుగా రాష్ట్ర అసెంబ్లీకి వైసీపీ సభ్యులు హాజరు కావడం లేదు. దీనిని అధికార పార్టీలు ఒక రకమైన అసెంబ్లీ బహిష్కరణగా అభివర్ణిస్తున్నాయి. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లోనే కాక ప్రజల్లో కూడా పెద్ద చర్చకు దారి తీసింది. ఒకవైపు వైసీపీ తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తుండగా, మరోవైపు సభకు రాని పార్టీకి ఆ హక్కు ఎలా ఇస్తారని కూటమి ప్రభుత్వం ప్రశ్నిస్తోంది.నిబంధనల ప్రకారం అసెంబ్లీ సభ్యుడు అరవై పని దినాలు సభకు హాజరు కాకపోతే అనర్హత వేటు పడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు జరగబోయే బడ్జెట్ సమావేశాలు కీలకంగా మారాయి. ఈ సమావేశాలతో అరవై పని దినాల సంఖ్య పూర్తవుతుందని, అప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసే ప్రక్రియను కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ), జనసేన పార్టీ , బీజేపీ ( కలిసిన కూటమి దీనిపై గట్టిగా ఆలోచిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.ఒకవేళ వైసీపీ ఎమ్మెల్యేలు అనర్హులైతే ఉప ఎన్నికలు తప్పవు. చట్టప్రకారం ఆరు నెలల లోపు ఉప ఎన్నికలు జరగాల్సి ఉంటుంది. అంటే వచ్చే ఆగస్టు లేదా సెప్టెంబర్ నెలల్లో ఈ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. అప్పటికి కూటమి ప్రభుత్వం దాదాపు రెండున్నరేళ్ల పాలనను పూర్తి చేసిన దశలో ఉంటుంది. సాధారణంగా ఈ కాలంలో కొంత మేర యాంటీ ఇన్కంబెన్సీ ప్రభావం కనిపించే అవకాశముంటుంది. అయినప్పటికీ అధికార బలం, ప్రభుత్వ వనరులు కూటమికి పెద్ద అడ్వాంటేజ్‌గా మారతాయని అంచనాలు ఉన్నాయి.మరోవైపు వైసీపీ పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. ఉప ఎన్నికలు వస్తే పార్టీ ఒంటరిగా పోరాడాల్సి ఉంటుంది. పైగా "ఒకసారి గెలిచిన తర్వాత అసెంబ్లీకి రాకుండా ప్రజా సమస్యలను విస్మరించారు" అనే విమర్శలు ప్రచారంలో ప్రధాన అంశంగా మారే అవకాశం ఉంది. ఈ అంశాన్ని కూటమి జనంలోకి బలంగా తీసుకెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం. దీంతో ఉప ఎన్నికల్లో అధికార పక్షానికే పైచేయి ఉంటుందని కొందరు విశ్లేషకులు చెబుతున్నారు.వైసీపీ కూడా ఈ పరిస్థితిని తేలిగ్గా తీసుకోవడం లేదని తెలుస్తోంది. అనర్హత వేటు పడితే ఉప ఎన్నికల్లో పార్టీకి ఎంతవరకు మద్దతు ఉంటుందనే అంశంపై అంతర్గతంగా సర్వేలు చేయించిందనే ప్రచారం ఉంది. ఆ సర్వేల్లో గతంలో ఉన్న అన్ని స్థానాలు తిరిగి దక్కే పరిస్థితి లేదన్న అంచనాలు వచ్చినట్టు రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ఒకవేళ సీట్ల సంఖ్య గణనీయంగా తగ్గితే అది పార్టీకి దీర్ఘకాలికంగా పెద్ద దెబ్బగా మారే అవకాశం ఉంది.ఈ మొత్తం పరిణామాల మధ్య, కొందరు సీనియర్ రాజకీయ నాయకులు ఒక సూచన చేస్తున్నారు. రాజకీయ భేషజాలను పక్కన పెట్టి అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చ చేయడమే వైసీపీకి ఉత్తమ మార్గమని వారు అభిప్రాయపడుతున్నారు. అలా చేస్తేనే కూటమి ఎత్తులకు సరైన ప్రత్యుత్తరం ఇవ్వగలుగుతుందని అంటున్నారు. లేకపోతే ఉప ఎన్నికలు జరిగితే కూటమికి నష్టమేమీ లేకుండా, వైసీపీకి మాత్రం ప్రమాదకర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందన్న భావన రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

## ఏపీ భవిష్యత్తును చూపించిన ఆర్థిక సర్వే

**గుంటూరు, జనవరి 31, పెన్ పవర్:** ఇటీవల పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే లో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన అంశాలు ప్రజల్లో ఆనందాన్ని కలిగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా నగరాల అభివృద్ధి, జీవన ప్రమాణాలు, ఆర్థిక స్థితిగతులపై చేసిన విశ్లేషణలో ఏపీ నుంచి రెండు నగరాలు టాప్ టెన్ జాబితాలో చోటు దక్కించుకోవడం గర్వకారణంగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లో ఆర్థిక ప్రగతి స్పష్టంగా కనిపిస్తోందని సర్వే పేర్కొనడం శుభ సూచకంగా భావిస్తున్నారు.ఆర్థిక సర్వే ప్రకారం ఏపీలో తిరుపతి, విజయవాడ ) నగరాలు అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతున్నాయి. జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉండటం, ఉపాధి అవకాశాలు పెరగడం, మౌలిక వసతులు విస్తరించడం వంటి అంశాల ఆధారంగా దేశంలోని ఉత్తమ నగరాల జాబితాను రూపొందించగా, అందులో ఈ రెండు నగరాలు చోటు దక్కించుకోవడం విశేషం. ప్రజలు కలిసి నివసించేందుకు అనుకూలంగా ఉండే నగరాలుగా గుర్తింపు రావడం ఏపీ అభివృద్ధికి నిదర్శనంగా భావిస్తున్నారు.ఇక నగరాల వృద్ధి వేగాన్ని పరిశీలిస్తే, హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా ఎదుగుతున్న నగరంగా విజయవాడను ఆర్థిక సర్వే గుర్తించింది. ఇది రాష్ట్రానికి మరింత పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తు అంచనాల ప్రకారం 2031 నాటికి హైదరాబాద్ జీడీపీ 201.4 బిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం ఉండగా, అదే సమయంలో విజయవాడ జీడీపీ 21.3 బిలియన్ డాలర్ల స్థాయికి చేరవచ్చని సర్వే అంచనా వేసింది. ఈ గణాంకాలు తెలుగు ప్రాంతాల ఆర్థిక శక్తిని ప్రతిబింబిస్తున్నాయని చెప్పవచ్చు.రాష్ట్ర రాజధాని అమరావతి గురించి కూడా ఆర్థిక సర్వేలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి శరవేగంగా కొనసాగుతోందని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త నగరాల నిర్మాణం జరుగుతోందని సర్వే వెల్లడించింది. అమరావతిని హరిత నగరంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రణాళికలు అమలు అవుతున్నాయని, దీనివల్ల పర్యావరణ అనుకూల అభివృద్ధికి అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొంది. రాజధానిగా అమరావతికి ఉన్న అవకాశాలు రాష్ట్ర భవిష్యత్తుకు కీలకంగా మారనున్నాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది.వాణిజ్యం, పరిశ్రమల రంగంలో కూడా ఏపీ ముందంజలో ఉందని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. రాష్ట్రంలో చేపట్టిన వాణిజ్య సంస్కరణలు వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరచాయని పేర్కొంది. సింగిల్ విండో విధానం (అమలుతో పరిశ్రమల ఏర్పాటుకు వేగం పెరిగిందని తెలిపింది. అంతర్జాతీయ స్థాయిలో అతి పెద్ద బల్క్ డ్రగ్ పార్క్ వంటి ప్రాజెక్టులు ఏపీకి రావడం రాష్ట్ర పారిశ్రామిక శక్తిని పెంచిందని సర్వే గుర్తించింది.ద్రవ్యోల్బణం విషయంలో కూడా ఏపీ మంచి ఫలితాలు సాధించినట్లు నివేదిక తెలిపింది. 202324 ఆర్థిక సంవత్సరంలో 7.57 శాతం ఉన్న ద్రవ్యోల్బణ రేటు, 202526 నాటికి 1.39 శాతానికి తగ్గడం ప్రజలకు ఊరట కలిగించే అంశంగా పేర్కొంది. మొత్తం మీద ఈ ఆర్థిక సర్వే ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా స్థిరంగా, భవిష్యత్తు వైపు నమ్మకంగా అడుగులు వేస్తోందని స్పష్టంగా చూపిస్తోంది.

## ఆ నేతలంతా సైలెంట్...

**గుంటూరు, జనవరి 31, పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల వైఖరి వింతగా ఉంది. వైసిపి హయాంలో చాలామంది నేతలు దూకుడుగా ఉండేవారు. సీనియర్లు మౌనంగా ఉండగా.. జూనియర్ లు విచ్చలవిడిగా మాట్లాడేవారు. నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేసేవారు. అటువంటి వారంతా ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నారు. కేసుల పరంగా ఇబ్బందులు పడుతున్నారు. జైలుకు వెళ్లిన వారు ఉన్నారు. అయితే ఇలా జైలుకు వెళ్లిన క్రమంలో చాలా రోజులుగా రిమాండ్ ఖైదీలుగా ఉండిపోతున్నారు. అటువంటివారు బెయిల్ పై బయటకు వచ్చే క్రమంలో కూటమి ప్రభుత్వంపై దూకుడుగా మాట్లాడుతున్నారు. తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. వారి దూకుడు చూస్తే ఇక ప్రభుత్వంపై గట్టి పోరాటం చేస్తారని అనుకోవచ్చు. అటు తర్వాత వారు ఎందుకో సైలెంట్ అవుతున్నారు. కనీసం మాట్లాడడం లేదు కూడా. అయితే పార్టీ నుంచి ఆశించిన స్థాయిలో వారికి సాయం దక్కకపోవడంతోనే వారు సైలెంట్ అవుతున్నట్లు తెలుస్తోంది.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ముందుగా మాజీ ఎంపీ నందిగాం సురేష్ అరెస్టు అయ్యారు. చాలా రోజులు పాటు ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. చివరకు న్యాయస్థానంలో ఆయనకు బెయిల్ దక్కింది. అయితే సురేష్ మాత్రం ప్రభుత్వం పై ఎటువంటి ఘాటు వ్యాఖ్యలు చేయలేదు. బయటకు మాట్లాడింది కూడా చాలా తక్కువ. అయితే అరెస్టు అయిన మిగతా నేతలు కంటే తన విషయంలో అధిష్టానం పెద్దగా పట్టించుకోవడం లేదన్న ఆవేదన ఆయనలో ఉంది. బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత ఆయన చాలా ఇంటర్వ్యూల్లో మాట్లాడారు. అరెస్టయిన తన కుటుంబాన్ని పట్టించుకోలేదన్న ఆవేదన ఆయనలో కనిపించింది. అయితే నందిగాం సురేష్ విషయంలో జగన్ ఆలోచన వేరేలా ఉంది. జగన్మోహన్ రెడ్డి సైతం ఆయనను పట్టించుకోలేదని అర్థమవుతోంది.వల్లభనేని వంశీ మోహన్ చాలా రోజులు రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో టిడిపి నుంచి గెలిచి ఆ పార్టీలోకి ఫిరాయించారు. చంద్రబాబుతో పాటు లోకేష్ లపై విరుచుకుపడ్డారు.

# వైఎస్ ఫ్యామిలీ లో పాలిటిక్స్
# అన్నా, చెల్లెళ్ల పాదయాత్ర

**కడప, జనవరి 31, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయ క్షేత్రం త్వరలో ఒక అరుదైన మరియు అత్యంత ఆసక్తికరమైన ఘట్టానికి వేదిక కాబోతోంది. వైఎస్సార్ వారసత్వ పోటీలో ఉన్న అన్నాచెల్లెళ్లు జగన్ మోహన్ రెడ్డి , వైఎస్ షర్మిల పోటాపోటీగా పాదయాత్రలకు సిద్ధమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పాదయాత్ర అనేది కేవలం ఒక ప్రచారం మాత్రమే కాదు, అది అధికార పీఠాన్ని అధిరోహించడానికి ఒక సెంటిమెంట్ , బలమైన అస్త్రం. గతంలో వైఎస్సార్, ఆ తర్వాత జగన్, షర్మిల , లోకేష్ అందరూ దీని ద్వారానే ప్రజలకు దగ్గరయ్యారు.మరోసారి అధికారం కోసం జగన్ తన పాదయాత్రను ఏడాదిన్నర ముందే ప్రకటించడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఉన్నట్లు కనిపిస్తోంది. షర్మిల ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టినప్పటి నుండి వైఎస్సార్ అభిమానులను తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. షర్మిల కూడా పాదయాత్రకు సన్నద్ధమవుతున్నారనే సమాచారంతోనే, జగన్ ముందస్తుగా తన యాత్రను ప్రకటించి హైప్ ను తన వైపుకు తిప్పుకోవాలని చూస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.సాధారణంగా ఏదైనా భారీ కార్యక్రమాన్ని ముందుగా ప్రకటిస్తే దానికి ఉండే క్రేజ్ తగ్గుతుంది. అయినప్పటికీ జగన్ ఈ సాహసం చేయడం వెనుక షర్మిల అడుగులను నియంత్రించే ఉద్దేశం ఉండవచ్చుని చర్చ జరుగుతోంది. జగన్ యాత్రను ప్రకటించిన తర్వాత షర్మిల కూడా అదే బాట పడితే, ఆమె జగన్‌ను అనుసరిస్తున్నారనే ముద్ర పడే అవకాశం ఉంది. అయితే, షర్మిల ఈ విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. జగన్ ప్రకటించారనే నెపంతో ఆగిపోకుండా, తనదైన శైలిలో ప్రజల్లోకి వెళ్లేందుకు ఆమె ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఒకే సమయంలో అన్నాచెల్లెళ్లు ఇద్దరూ రోడ్లపైకి వస్తే ఏపీ రాజకీయం రెండు గ్రూపులుగా విడిపోయే అవకాశం ఉంది.జగన్ పాదయాత్ర





ప్రధానంగా గత ఎన్నికల్లో కోల్పోయిన ప్రజాధారణను తిరిగి సంపాదించుకోవడానికి, అలాగే తన కేడర్‌లో ఉత్సాహం నింపడానికి ఉద్దేశించినది. కానీ షర్మిల వ్యూహం వేరుగా ఉంది. ఆమె జగన్ వైఫల్యాలను ఎండగట్టడమే కాకుండా, నిజమైన వైఎస్సార్ వారసురాలు నేనే అని నిరూపించుకోవాలని చూస్తున్నారు. తాజాగా ఆమె విజయవాడలో జగన్ నైజంపై చేసిన విమర్శలు దీనికి సంకేతం. జగన్ యాత్ర ప్రకటించడంపై ఆమె వేసిన సెటైర్లు చూస్తుంటే, పాదయాత్రలో ఆమె జగన్‌ను మరింత వ్యక్తిగతంగా, రాజకీయంగా ఇరకాటంలో పెట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జగన్ తన పాదయాత్ర ద్వారా తన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేయాలని చూస్తుంటే, షర్మిల మాత్రం ఆ పథకాల అమలులో జరిగిన లోపాలను, జగన్ పాలనలోని లోపాలను ఎత్తిచూపే అవకాశాలు ఉన్నాయి. ఒకప్పుడు జగన్ కోసం షర్మిల పాదయాత్ర చేశారు. జగనన్న వదిలిన బాణాన్ని అని గర్వంగా చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు అదే బాణం జగన్‌ను గురి పెడుతోంది. ఒకే రాష్ట్రంలో, ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు నేతలు, ఒకే లక్ష్యం కోసం వేర్వేరుగా పాదయాత్రలు చేయడం భారత రాజకీయ చరిత్రలో ఒక అరుదైన ఘట్టం కాబోతోంది. వీరిద్దరి మధ్య పోరాటమే రాబోయే ఎన్నికల వరకు ఏపీ రాజకీయాల్లో హైలైట్ కానుంది. ప్రజలు ఎవరికి వారసత్వం కట్టబెడతారో వేచి చూడాలి.

## తెలుగు తమ్ముళ్ల మధ్య తగవులు పాత నేతలు వర్సెస్ కొత్త లీడర్లు

**విజయవాడ, జనవరి 31, పెన్ పవర్:**
తెలుగుదేశం తన చరిత్రలోనే ఎన్నడూ లేని రీతిలో అత్యధిక సీట్లను సాధించి ఏపీలో మళ్లీ అధికారంలోకి వచ్చింది. ప్రత్యర్థి వైసీపీను నేలకరిపించడమే కాదు.. కేంద్రంలోనూ అనుకూల వాతావరణం రావడంతో ఆ పార్టీ ఎప్పుడూ లేనంత స్ట్రాంగ్‌గా ఉంది. కానీ పార్టీ కార్యకర్తల్లో ఎక్కడో ఆవేదన.. సీనియర్లలో ఎందుకో అసంతృప్తి. ఆత్మగౌరవ నినాదానికి ప్రతిరూపమైన తెలుగుదేశం సోల్.. దెబ్బతింటోందా.. అన్న ఆలోచన కల్ట్ తెలుగుదేశం అభిమానుల్లో కలుగుతోంది.తెలుగుదేశంఁ అత్యంత విజయవంతమైన, దేశంలోని అతిపెద్ద రీజనల్ పార్టీ. 44 ఏళ్ల క్రితం ప్రారంభమైన తెలుగుదేశానికి కార్యకర్తలే అసలైన బలం. సైద్ధాంతిక పునాదులతో నిర్మితమైన ఆ పార్టీ కాలానుగుణంగా వస్తున్న మార్పులతో సతమతమవుతోందా అనిపిస్తోంది. కొత్త లీడర్ల ప్రవేశం.. ఇతర పార్టీ నేతల సాంగత్యం.. నేతల్లో తగ్గిపోతున్న ఎమోషన్.. ఇవన్నీ కార్యకర్తలకు కాస్త కష్టం కలిగిస్తున్నట్లుగానే ఉంది. పార్టీలోనే కొందరి సీనియర్ నేతల సణుగుళ్లు కూడా అందుకు నిదర్శనమే..!తెలుగుదేశం అనేది బలమైన భావోద్వేగాలతో నిర్మితమైన ప్రాంతీయ పార్టీ.. కార్యకర్తల్లో ఉద్వేగం.. అంకిత భావం ఎక్కువ. వ్యక్తుల కంటే పార్టీ ఎక్కువ అనే ఫీలింగ్ ఆ పార్టీకి ఇంధనం. అందుకే ఎన్ని ఆటుపోట్లు వచ్చినా తట్టుకుంది. నాలుగు సార్లు ఎన్నికల్లో ఓడిపోయినా ఇంకా నిలబడగలిగింది. అయితే కాలానుగుణంగా వస్తున్న మార్పులు పార్టీ కట్టును తప్పిస్తున్నాయా అనిపిస్తోంది. ముఖ్యంగా ఈసారి ఎన్నికల తర్వాత తెలుగుదేశంలో ఆ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా బయటపార్టీల నుంచి తీసుకున్న నాయకుల వల్లనైతేనేమీ.. తెలుగుదేశంలో పైస్థాయి నాయకత్వం నుంచీ కిందిస్థాయి వరకూ కాలక్రమేణా జరిగిన నాయకత్వ మార్పుల వల్లనైతే నేమీ ఒకప్పటి గాఢత తగ్గిందనేది వాస్తవం.కోర్ తెలుగుదేశానికి అధికారంలో భాగస్వామ్యం దక్కడం లేదనడానికి ఓ చిన్న ఎగ్జాంపుల్ మంత్రివర్గ కూర్పే. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి మినహా.. 24మంది మంత్రులు ఉన్నారు. వీరిలో మిత్రపక్షాలకు చెందిన నలుగురూ కొత్తమంత్రులే. వారని మినహాయిస్తే.. మిగిలిన 20మంది మంత్రుల్లో పాతవారు కేవలం ఆరుగురు. అంటే మిగిలిన 14మంది కొత్తవారే. ఇందులో ఇతర పార్టీల్లోకి వెళ్లొచ్చిన వాళ్లు.. యాక్టివ్‌గా లేని వాళ్లు ఉండటం తెలుగుదేశం కార్యకర్తలకు అప్పుడే నచ్చలేదు. కొత్త నాయకత్వం పేరుతో పార్టీ ఐచీూను ఏమాత్రం అర్థం చేసుకోని వారికి అప్పగించారనే విమర్శలున్నాయి. ఇక కొంతమంది మంత్రులు "ఏ కోటాలో" మంత్రి పదవి దక్కించుకున్నారో తెలీదు కానీ .. అసలు వాళ్లకి పార్టీతో కిందిస్థాయిలో కనెక్షన్ లేదు.పార్టీని కాపాడటానికో.. లేక ఆర్థిక పరిపుష్టి కలిగించడానికో.. లేక ప్రత్యర్థి పార్టీని బలహీనపరచాలన్న లక్ష్యంతోనో కొన్ని నిర్ణయాలు జరిగాయి. వీటివల్ల తెలుగుదేశంలో ఎప్పటి నుంచో ఉన్న సీనియర్లు పక్కకు తప్పుకోవలసి వచ్చింది. పార్టీ అధికారంలోకి వచ్చినా.. తాము గెలిచినా కూడా కొంతమంది పార్టీ నేతలు 'త్యాగం' చేయాల్సి వచ్చింది. చాలా నియోజకవర్గాల్లో పొత్తుల వల్ల అడ్జెస్ట్‌మెంట్‌లు, బయట నుంచి తీసుకున్న వారి వల్ల కలిగిన ఇబ్బందులు ఇలా అనేక రూపాల్లో కొన్నాళ్లుగా ప్రతిస్పందనలు వస్తూనే ఉన్నాయి.తెలుగుదేశంలో పార్టీని ఓన్ చేసుకుని ఃఁ పార్టీ లైన్‌పై చాలా కచ్చితంగా ఉండే నేతలు కొంతమంది ఉన్నారు. అయ్యన్నపాత్రుడు పార్టీ అధికారంలో లేనప్పుడు.. తన వాయిస్‌ను బలంగా వినిపించారు. ఇతర పార్టీల నేతలకు ప్రాధాన్యం ఇవ్వడాన్ని అంతగా ఇష్టపడరు. ఈ మధ్య ఆయన కుమారుడు కూడా నేరుగా ఇలాగే మాట్లాడారు. "వైసీపీ వాళ్లకి వంగి దండాలు పెట్టాల్సిన ఖర్మ లేదన్నారు.." టీడీపీలో మరో నేత చింతమనేని ప్రభాకర్ ఫైర్‌బ్రాండ్. పార్టీ లైన్ విషయంలో పక్కాగా ఉంటారు. ఆయనకు కూడా ఏలూరు జిల్లాలో సమస్యలు వచ్చాయి. మంత్రి పార్థసారథి కొంతమంది వైసీపీ నేతలను పార్టీలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారంటూ చిరాకుపడ్డారు. పార్టీ పుట్టినప్పటి నుంచీ ఉన్న వాళ్లలో ఇప్పటికీ కొనసాగుతున్న వారిలో అయ్యన్న, బుచ్చయ్య చౌదరి ఉన్నారు. వయసు మీద పడుతున్నా తనకు మంత్రి పదవి రాకపోవడంపై బుచ్చయ్య చాలా సార్లు ఆవేదన చెంది.. ఇక తనకు రాదని డిసైడై పార్టీలో స్తబ్ధుగా ఉంటున్నారు. అయితే ఆయన కూడా ఈమధ్య కొంతమంది "జూనియర్లు" తనకే సలహాలు ఇస్తున్నారంటూ చిటపటలాడారు. పార్టీ పుట్టినప్పటి నుంచీ ఉన్న మరో నేత యనమల కూడా సైడ్‌లైన్ అయిపోయారు. ఆయన కూడా అప్పడప్పుడూ కనిపించీ.. కనిపించనట్లు అసంతృప్తి బయటపెడుతూనే ఉంటారుతెలుగుదేశం అధికారంలో ఉన్నా.. లేకున్నా.. ఆ పార్టీ నాయకత్వం చాలా పటిష్టంగా ఉంటుంది. అధికారంలో ఉన్నప్పుడు దేవేందర్ గౌడ్, ఎర్రన్నాయుడు, యనమల, అయ్యన్న వంటి సీనియర్లు పార్టీకి వెన్నుదన్నుగా ఉండేవారు. 2004–14 ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. పయ్యావుల, ధూళిపాళ్ల, దేవినేని రేవంత్ రెడ్డి లాంటి వాళ్లు పార్టీకి స్ట్రైకింగ్ ఫోర్సుగా ఉండేవారు. కానీ 2014 నుంచే పార్టీ ఫంక్షనింగ్‌లో చాలా మార్పులు వచ్చాయి. సీనియర్లు పార్టీని డిఫెండ్ చేయడం మానేశారు. మంత్రి పదవి రావడం లేదన్న అసంతృప్తి వల్ల ధూళిపాళ్ల రాష్ట్ర కార్యాలయానికి రావడమే మానేశారు. తనను పక్కన పెట్టారని దేవినేని కూడా అంతంత మాత్రంగానే ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ నుంచి ఏదైనా విమర్శ వస్తే.. ఇప్పుడు పార్టీ తరపున మాట్లాడటానికి వంగలపూడి అనిత తప్ప ఎవరూ లేరు. ఇంకా ఎంత దైన్యస్థితి అంటే ఏదైనా మంత్రిత్వ శాఖకు సంబంధించిన విషయాలపై ఆరోపణలు వస్తే.. అన్నింటికీ చంద్రబాబో.. లోకేషో ఆన్సర్ చేసుకోవాలి తప్పితే.. ఆ మంత్రుల జాడ ఉండదు.ఇలాంటి పరిణామాలతో పార్టీ కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారు. లీడర్ల కన్నా పార్టీనే నమ్మే కార్యకర్తలు తెలుగుదేశంలో ఎక్కువగానే ఉంటారు. అలా పార్టీతో మమేకం అయిన స్థానిక నాయకత్వంతో వాళ్లు కలవగలుగుతారు కానీ.. మిక్సిడ్ కల్చర్ వాళ్లకు కాస్త ఇబ్బందిగానే ఉంది. ఇంక కొన్ని చోట్ల అయితే పార్టీని పూర్తిగా గాలికొదిలేసి సంపాదించడమే టార్గెట్ గా ఉన్న ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల విజేత రైబాకినా..

# ఫైనల్లో సబలెంకాపై థ్రిల్లింగ్ విక్టరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ మహిళల విజేతగా ఎలెనా రైబాకినా నిలిచింది. మెల్‌బోర్న్‌లో శనివారం (జనవరి 31) జరిగిన మ్యాచ్ లో ప్రపంచ నంబర్ వన్ అరీనా సబలెంకాను ఓడించి టైటిల్ తమ ఖాతాలో వేసుకుంది. హోరాహోరీగా సాగిన ఫైనల్లో రైబాకినా 6-4, 4-6, 6-4 తేడాతో ఓడించి తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. మూడేళ్ల క్రితం 2023లో జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో సబలెంకా చేతిలో ఓడిపోయిన రైబాకినా తాజా విజయంతో ప్రతీకారం తీర్చుకుంది. రైబాకినాకు ఇదే తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ కావడం విశేషం. 2023 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో రైబాకిన తొలి సెట్ గెలిచి ఆ తర్వాత వరుసగా రెండు సెట్లలో సబలెంకా చేతిలో ఓడిపోయింది. 2026 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో కూడా అదే సీన్ రిపీట్ అయ్యేలా కనిపించింది. తొలి సెట్ ను రైబాకిన చాలా కూల్ గా 6-4తో గెలుచుకుంది. అయితే రెండో సెట్ లో మాత్రం సబలెంకా ధాటికి వెనకబడి పోయింది. ఈ నెంబర్ వన్ సీడ్ హార్డ్ హిట్టింగ్ దెబ్బకు రైబాకిన వద్ద సమాధానం లేకుండా పోయింది. కీలకమైన సమయంలో సర్వీస్ కోల్పోయి సెట్ ను 3-6 తేడాతో చేజార్చుకుంది. నిర్ణయాత్మక మూడో సెట్ ప్రారంభంలో అంతా సబలెంకా హవా కొనసాగింది. తన సర్వీస్ ను నిలుపుకోవడంతో పాటు రెండో గేమ్ లో రైబాకిన సర్వీస్ ను బ్రేక్ చేసి 2-0 ఆధిక్యంలో నిలిచింది. ఆ తర్వాత తన సర్వీస్ నిలుపుకొని 3-0 ఆధిక్యంలోకి వెళ్ళింది. ఈ సమయంలో సబలెంకా విజయం ఖాయమని చాలామంది భావించారు. అయితే ఇక్కడ నుంచి రైబాకిన షో స్టార్ట్ అయింది. తన సర్వీస్ ను నిలుపుకొని తొలి గేమ్ గెలిచిన ఈ కజకిస్తాన్ ప్లేయర్ ఆ తర్వాత టాప్ లెవల్ ఆట తీరుతో చెలరేగిపోయింది. వరుసగా ఐదు గేమ్ లు గెలిచి 5-3 ఆధిక్యంలోకి వెళ్ళింది. తన సర్వీస్ ను జాగ్రత్తగా నిలుపుకొని మ్యాచ్ తో పాటు టైటిల్ కూడా గెలుచుకుంది.

# వరల్డ్ కప్ సెమీస్‌లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్.. టీమిండియా పరిస్థితి ఏంటి..?




**హైదరాబాద్ పెన్ పవర్:** అండర్-19 వరల్డ్ కప్ లో భాగాంగా ఇప్పటికే మూడు జట్లు సెమీ ఫైనల్ కు అర్హత సాధించాయి. గ్రూప్ లో ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్ తో పాటు గ్రూప్-బి లో ఇంగ్లాండ్ ఇప్పటికే సెమీస్ కు చేరుకున్నాయి. గ్రూప్ ఏ లో ఆస్ట్రేలియా ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో విజయం సాధించింది. మరోవైపు ఆఫ్ఘనిస్తాన్ ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో మూడు విజయాలతో సెమీస్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకుంది. మరోవైపు గ్రూప్ బి లో ఇంగ్లాండ్ ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో గెలిచి సెమీస్ కు చేరుకుంది. గ్రూప్ బి లో ఇండియా లేదాపాకిస్థాన్ జట్లలో ఒక జట్టే సెమీస్ కు చేరే అవకాశం ఉంది. అండర్-19 వరల్డ్ కప్ సూపర్ సిక్స్ లో భాగంగా ఇండియా ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్ ల్లో విజయం సాధించింది. మరోవైపు పాకిస్థాన్ ఆడిన మూడు మ్యాచ్ ల్లో రెండు గెలిచింది. రెండు జట్లు ఆదివారం (ఫిబ్రవరి 1) బులవాయోలోని క్వీన్ స్పోర్ట్స్ క్లబ్‌లో మ్యాచ్ ఆడాల్సి ఉంది. సెమీస్ కు చేరాలంటే ఈ రెండు జట్లకు చివరి మ్యాచ్ చాలా కీలకం. ఇండియా గెలిస్తే నేరుగా సెమీ-ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. ఒకవేళ టీమిండియా ఓడిపోయినా సెమీస్ కు వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే భారీగా ఓడిపోకుండా చూసుకోవాలి. ఓవరాల్ గా ఈ మ్యాచ్ లో ఇండియాకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయి. సెమీ ఫైనల్లో పాకిస్థాన్ ను ఇంటికి పంపే సువర్ణావకాశం టీమిండియాకు ముందు ఉంది. ఇటీవలే జరిగిన ఆసియా కప్ ఫైనల్లో ఇండియాను పాకిస్థాన్ ఓడించింది. ఆ పరాజయానికి ప్రతీకారం తీసుకునే అవకాశం టీమిండియాకు ఇప్పుడు వచ్చింది.ఇప్పటివరకు టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా వస్తున్న భారత జట్టు స్థాయికి తగ్గట్టుగా ఆడితే పాకిస్థాన్ పై గెలవడం అంత కష్టం కాదు. వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, ఆయుష్ మాత్రే, అభిజ్ఞాన్ కుండు చెలరేగాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. పాకిస్థాన్ లాంటి జట్టును ఇంటికి పంపించి సెమీస్ కు చేరుకుంటే అంతకంటే కిక్ ఏం ఉంటుంది అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# టీ20 ప్రపంచకప్‌కు ముందు ఆస్ట్రేలియాకు బిగ్ షాక్... స్టార్ పేసర్ ఔట్!

- గాయం కారణంగా టీ20 ప్రపంచకప్‌కు దూరమైన ప్యాట్ కమిన్స్
- తుది జట్టులో కమిన్స్ స్థానంలో బెన్ ద్వార్షుయిస్‌కు చోటు
- గాయం నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వచ్చిన జోష్ హేజిల్‌వుడ్
- మిచెల్ మార్ష్ కెప్టెన్సీలో బరిలోకి దిగనున్న ఆస్ట్రేలియా




**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిబ్రవరి 7న ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్‌కు ముందు ఆస్ట్రేలియా జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జట్టు స్టార్ పేస్ బౌలర్, కీలక ఆటగాడు ప్యాట్ కమిన్స్ గాయం కారణంగా మెగా టోర్నీకి పూర్తిగా దూరమయ్యాడు. ఈ మేరకు ప్రావిజనల్ జట్టులో రెండు మార్పులు చేసి, 15 మందితో కూడిన తుది జట్టును క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ఇవాళ ప్రకటించింది. గతేడాది జూలైలో వెన్ను గాయానికి గురైన కమిన్స్, ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. దీంతో అతడిని టోర్నీ నుంచి తప్పించాలని సీఏ నిర్ణయించింది. కమిన్స్ స్థానంలో మరో పేసర్ బెన్ ద్వార్షుయిస్‌ను జట్టులోకి తీసుకున్నారు. అదే సమయంలో టాప్ ఆర్డర్ బ్యాటర్ మ్యాథ్యూ షార్ట్‌ను కూడా తుది జట్టు నుంచి తొలగించారు.అయితే, గాయాల కారణంగా యాషెస్ సిరీస్‌కు దూరమైన మరో ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ పూర్తి ఫిట్‌నెస్ సాధించి జట్టులోకి తిరిగి రావడం ఆసీస్‌కు ఊరటనిచ్చే అంశం. పాకిస్థాన్ పర్యటనకు దూరమైన టిమ్ డేవిడ్ కూడా తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఈ జట్టుకు మిచెల్ మార్ష్ సారథ్యం వహించనున్నాడు. హేజిల్‌వుడ్, నాథన్ ఎల్లిస్, జేవియర్ బార్ట్‌లెట్‌లతో పేస్ విభాగం బలంగానే ఉంది. శ్రీలంక, భారత్‌లో జరగనున్న ఈ టోర్నీలో స్పిన్‌కు ప్రాధాన్యం ఇస్తూ ఆడమ్ జంపా, మాథ్యూ కునెమన్‌లను జట్టులో చేర్చారు. ఆస్ట్రేలియా గ్రూప్-బీలో ఉండగా, ఫిబ్రవరి 11న కొలంబోలో ఐర్లాండ్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది.



నైరా బెనర్జీ యొక్క అద్భుతమైన రెడ్ చీర త్రోబ్యాక్

# #బార్డర్ 2.. 'దురంధర్'ని టచ్ చేయడం అసాధ్యం



బాలీవుడ్ మీడియా ఒక్కోసారి ఊదరగొట్టేస్తుంటుంది. ముఖ్యంగా ఉత్తరాది బాక్సాఫీస్ వద్ద సౌత్ సినిమా డామినేషన్ ని హిందీ మీడియా తట్టుకోలేకపోతోంది. పర్యవసానంగా బాలీవుడ్ రైజింగ్ ని చూడాలని కసిగా వేచి చూస్తోంది. కరోనా క్రైసిస్ తర్వాత ఉత్తరాదిన దక్షిణాది సినిమా హవా కొనసాగడం... హిందీ పరిశ్రమ డిజాస్టర్లతో నీరసపడిపోవడంతో ఇంతకాలం వేచి చూసింది. షారూఖ్ పఠాన్- జవాన్ కొంతవరకూ ఊరట. స్త్రీ 2, చావా లాంటి సినిమాలు ఆదుకున్నాయి. ఇప్పుడు రణ్ వీర్ సింగ్ -దురంధర్- హిందీ పరిశ్రమ గౌరవాన్ని కాపాడింది. -దురంధర్- చిత్రం 50రోజుల్లో 800కోట్ల నెట్... వసూళ్లను సాధించడం నిజంగా ఒక రికార్డ్. అయితే దురంధర్ వసూళ్ల విషయంలో కొన్ని హిందీ మీడియాలు చాలా హైప్ క్రేయేట్ చేయడానికి ప్రయత్నించాయన్నది వాస్తవం. ఒరిజినల్ లెక్కలకు మీడియా చూపించిన లెక్కలకు కచ్చితంగా తేడా ఉంది. అయినా దురంధర్ క్లీన్ బ్లాక్ బస్టర్ గా రికార్డులకెక్కిందనడంలో సందేహం లేదు.అయితే ఇప్పుడు సన్నీడియోల్ లాంటి సీనియర్ హీరో నటించిన బార్డర్ 2 చిత్రం విషయంలోను బాలీవుడ్ మీడియా అత్యుత్సాహం చూస్తుంటే ఇది చాలా కామెడీగా అనిపిస్తోంది. బార్డర్ 2 చిత్రం 6 రోజుల్లో 213 కోట్ల నెట్ వసూలు చేసింది. అయితే బార్డర్ 2 దురంధర్ రికార్డులను కొట్టేస్తుంది! అంటూ ఒక సెక్షన్ మీడియా ప్రచారం చేస్తోంది. నిజానికి బార్డర్ 2 కి అంత సీన్ లేదని కొందరు క్రిటిక్స్ విశ్లేషించారు.బార్డర్ 2 చిత్రం 50 రోజులు ఆడినా 800కోట్లు తేవడం కష్టం.. ఇప్పటికి బాగా ఆడుతున్నా కానీ, దురంధర్ రన్ వేరే.. దురంధర్ చిత్రానికి సంక్రాంతి సెలవులు బాగా కలిసొచ్చాయి... సౌత్ లో కూడా బాగా ఆడింది.. ఆ పరిస్థితి సన్నీడియోల్ బార్డర్2 చిత్రానికి లేదు. దురంధర్ ఒరిజినల్ కథతో.. బయోపిక్ కేటగిరీలో వచ్చిన సినిమా కాబట్టి అన్ స్టాపబుల్ గా దూసుకెళ్లింది.. కానీ బార్డర్ 2 సీక్వెల్ సినిమా... ఇప్పటికే చూసేసిన ఎమోషన్స్ రొటీన్ వార్ డ్రామా కాబట్టి దీనికి అంత సీన్ లేదని విశ్లేషిస్తున్నారు.

నిజానికి బార్డర్ 2 చిత్రానికి పండగ సెలవులు ఏవీ కలిసి రాలేదు. కేవలం వీకెండ్స్ పై మాత్రమే ఆధారపడి ఫుల్ రన్ ని సాగించాల్సి ఉంటుంది. అందువల్ల దురంధర్ రేంజులో వసూలు చేయడం సాధ్యపడదు. అలాగే బార్డర్ 2 కి రెండో వారంలో అసలైన టెస్ట్ మొదలవుతుంది. ఇంకా నాలుగైదు వారాలు భారీగా వసూలు చేయాల్సి ఉంటుంది. కానీ ఈ దేశభక్తి సినిమా దురంధర్ స్థాయికి వెళుతుందని ట్రేడ్ భావించడం లేదు. అయితే బార్డర్ 2 సన్నీడియోల్ కెరీర్ బెస్ట్ హిట్ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఈ చిత్రంలో నటించిన వరుణ్ ధావన్, అహాన్ శెట్టి లాంటి యువహీరోలకు ఒక మంచి హిట్టు దక్కినట్టయిం ది. ఇకపై యంగ్ హీరో లు సోలో హిట్లతో నిరూపించాల్సి ఉంటుంది.



షామా సికిందర్ అద్భుతంగా కనిపిస్తున్నాడు!

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965